S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక | తెలుగు దినపత్రిక

సంపుటి: 18 | సంచిక: 333 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 15 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

సమయం

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

# భారీ క్లౌడ్ బరస్ట్

## మాచైల్ మాతా యాత్ర మార్గంలో విషాదం

జమ్మూకశ్మీర్‌లోని చోసిటీలో గురువారం చోటు చేసుకున్న భారీ క్లౌడ్ బరస్ట్ పెను విషాదం నింపింది. మృతుల సంఖ్య అంతకంతకూ పెరిగే అవకాశంఉందని భావిస్తున్నారు. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో జరిగిన విషాదంలో ఇప్పటివరకు 46 మృత దేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకొన్నారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టి 167 మందిని కాపాడగా.. వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నట్లు వెల్లడించారు.

- 46మంది మృతదేహాలు లభ్యం
- 167మందిని కాపాడిన సహాయక సిబ్బంది
- 38 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడి
- మరణాల సంఖ్య కూడా పెరిగే ప్రమాదం

4





# జగన్ ఇలాఖాలో టీడీపీ హవా

## పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీల్లో ఘన విజయం

- 30 ఏళ్ల తరవాత తొలిసారి పులివెందులలో గెలుపు
- పులివెందులలో లతారెడ్డికి 6050 ఓట్ల మెజార్టీ
- వైసీపీ అభ్యర్థికి కేవలం 685 ఓట్లే
- రంగంలో ఉన్న 10 మంది అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు
- ఒక స్వతంత్ర అభ్యర్థికి ఒక్క ఓటు కూడా పడని వైనం
- మరో ఐదుగురికి అయిదులోపే పోలైన ఓట్లు
- ఒంటిమిట్టలోనూ తెలుగుదేశందే హవా
- విజయం సాధించిన ముద్దు కృష్ణారెడ్డి




5

**కడప :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఉత్కంఠ రేపిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలకు తెరపడింది. నువ్వా...నేనా అంటూ.. రసవత్తరంగా సాగిన ఎన్నికల సమరంలో టిడిపి పైచేయి సాధించింది. మాటల

మిగతా 5 లో

### 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశాం



- కష్టపడిన నేతలు, కార్యకర్తలకు అభినందనలు
- జడ్పీటిసిల విజయంపై చంద్రబాబు హర్షం

### పులివెందులలో ప్రజాస్వామ్యం ఖూనీ



- దీనిని బ్లాక్ డేగా మేము భావిస్తున్నాం
- మాజీమంత్రి బొత్స సత్యనారాయణ

## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

### ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

- ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం
- ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా దళాలు సిద్ధం
- స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్
- ద్రవ్యోల్బణం తగ్గుముఖం.. బలంగా ఆర్థిక వ్యవస్థ
- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము

2



స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు.



## ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

### తొలంగించిన 65లక్షల పేర్లను ప్రచురించండి

- మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి
- 19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి.. 22 నాటికి మాకు ఇవ్వండి
- బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ
- ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం

4

### 'ఓట్ చోర్' పదం వాడొద్దు

- ఆధారాలుంటే అఫిడవిట్ ద్వారా తెలియజేయాలి
- రాహుల్ విమర్శలకు ఈసీ మరోమారు ఘాటు జవాబు




## సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల

- వర్షాలపై అప్రమత్తంగా ఉండండి
- తక్షణ సహాయ చర్యలకు సిద్ధం కావాలి
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

02







## నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

2


బాలికపై అత్యాచారం.. హత్య కేసులో ఉరిశిక్ష

## అమ్మవారి విగ్రహం భద్రపర్చండి




- పెద్దమ్మ గుడి కూల్చివేతపై వివరాలు సమర్పించండి
- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

మిగతా 2 లో



## ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

2

అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



# నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

## బాలికపై అత్యాచారం.. హత్య కేసులో ఉరిశిక్ష

**నల్గొండ, ఆగస్ట్ 14:** నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. మైనర్ బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసిన నిందుతుడికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. పోక్సో, హత్య కేసులో నిందుతుడికి ఉరిశిక్ష విధించింది. అంతేకాదు జరిమానాగా లక్షా పది వేల రూపాయలు కట్టాలని ఆదేశించింది. నిందుతుడికి ఉరిశిక్ష విధించిన నల్గొండ కోర్టుపై బాధిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2013లో మొహమీ ముక్రమ్ అనే వ్యక్తి 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారం చేశాడు. అనంతరం మైనర్ బాలికను హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశాడు. మూడు రోజుల తర్వాత పోలీసులు బాలిక మృతదేహాన్ని గుర్తించారు. నిందితుడిపై నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. 2015లో ఛార్జ్ షీట్ దాఖలు అయింది. గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరిగాయి. పోక్సో, హత్య నేరం కేసులో తాజాగా నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తీర్పు వెలువరించారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయడంతో పాటు హత్యకు పాల్పడిన కేసులో నిందితుడికి పోక్సో చట్టం కింద కోర్టు ఉరిశిక్ష విధించింది. 2013లో నిందితుడు మోహమ్మి ముకట్టము, 12 ఏళ్ల బాలిక నల్గొండలోని ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను హత్య చేసి మృతదేహాన్ని కాలువలో పడేశాడు. దీనిపై వన్‌టౌన్ పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం, హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరగగా, నేడు పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తుదితీర్పు వెలువరించారు.

# అమ్మవారి విగ్రహం భద్రపర్చండి

## పెద్దమ్మ గుడి కూల్చివేతపై వివరాలు సమర్పించండి

## ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం


**హైదరాబాద్, ఆగస్ట్ 14:** బంజారాహిల్స్ రోడ్ నెం.12 పెద్దమ్మ గుడి కూల్చివేతపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని భద్రంగా భద్రపరచాలని సూచించింది. విగ్రహం కూల్చివేతపై పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 18కు వాయిదా వేసింది. పెద్దమ్మ గుడి కూల్చివేతపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ నమోదైంది. అక్రమంగా కూల్చిన ఆలయాన్ని తక్షణమే నిర్మించాలని పల్లె వినోద్ కుమార్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం విగ్రహాన్ని భద్రపరిచి.. కూల్చివేతలకు గల ఆధారాలను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బంజారాహిల్స్‌లోని పెద్దమ్మగుడి కూల్చివేతపై కొద్ది రోజులుగా వివాదం సాగుతోంది. కూల్చివేతకు నిరసనగా హిందూ సంఘాలు పెద్దఎత్తున నిరసనలు తెలిపారు. ఈ మేరకు గత మంగళవారం కుంకుమార్చాన పూజకు పిలుపునిచ్చారు హిందూ సంఘాల ప్రతినిధులు. ఈ పిలుపుతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బంజారాహిల్స్‌కు వెళ్లే అన్ని మార్గాలనూ మూసివేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పెద్దమ్మగుడి దగ్గర భారీగా పోలీసులను మోహరించారు. కాగా, తాజాగా ఈ ఘటనపై హైకోర్టులో విచారణ జరిగింది.

# బీఫ్ లవర్‌కు హైకోర్టు మొట్టికాయలు

**హైదరాబాద్, ఆగస్టు 14 :** హైదరాబాద్‌లోని హైకోర్ట్ వేదికపై గురువారం ఓ విచిత్రమైన పరిస్థితి చోటుచేసుకుంది. శుక్రవారం బీఫ్ అమ్మకాలపై నిషేధం ఎత్తివేయాలని కోరుతూ బీఫ్ తినే వ్యక్తి పిటిషన్ దాఖలు చేశాడు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్ట్ జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి.. 'బీఫ్ తినాలనుకుంటే ముందు రోజు కొనుక్కుని రేపు తినవచ్చు కదా.. అలా ఎందుకు పిటిషన్ వేసారు'? అని ప్రశ్నించారు. బీఫ్ అమ్మేవాళ్లు ఎలాంటి పిటిషన్ దాఖలు చేయలేదని తెలిపారు. తన వాదనలో, బీఫ్ అమ్మకాలను ఎందుకు నిషేధించకూడదో పిటిషన్ దాఖలు చేసిన వ్యక్తి చెప్పలేకపోయాడు. దీనిపై హైకోర్ట్ పిటిషన్‌ను కొట్టి వేస్తేనే సరిపోతుందని తీర్పు ఇచ్చింది. పిటిషన్ వేసిన వ్యక్తి విచారణలో మౌనంగా ఉండటం ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణమైందని హైకోర్ట్ పేర్కొంది. ఈ పిటిషన్ సర్వత్రా చర్చకు దారితీసింది.

# ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

## అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన : గడ్కరీ



**నాగపూర్, ఆగస్ట్ 14:** అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన జరిగిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్–పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగిందని గుర్తించాలని అన్నారు. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా భారత్ మారుతుందని గడ్కరీ పేర్కొన్నారు. భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పుర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు– విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ –టె–క్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు– ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

మొదటి పేజీ తరువాయి



స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే 78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్పందన ఇదని, దీనితో మన సాయుధ దళాలు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు– హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు. ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్ర్యం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు–ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం–2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం÷–ర కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేశారన్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల

## వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

## తక్షణ సహాయ చర్యలకు సిద్ధం కావాలి


## రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, ఆగస్ట్ 14:** వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు– తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు. మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

# పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

## డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం



**హైదరాబాద్, ఆగస్ట్ 14:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలంగాణ పోలీసుశాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ– వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ– ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు– కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.



# టూరిస్టుల భద్రతకు ప్రత్యేక దళం

- తొలిదశలో టూరిజం శాఖకు 80 మంది పోలీసుల కేటాయింపు
- డీజీపీ డాక్టర్ జితేందర్ వెల్లడి

**హైదరాబాద్, ఆగస్ట్ 14:** తెలంగాణ రాష్ట్రంలో టూరిస్టుల భద్రత కోసం త్వరలో టూరిస్ట్ పోలీసులను కేటాయించనట్టు– రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ వెల్లడించారు. తెలంగాణ టూరిజం శాఖ, పోలీస్ శాఖ ల మధ్య సమన్వయ సమావేశం బుధవారం డీజీపీ కార్యాలయంలో జరిగింది. టూరిజం శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, శాంతి భద్రతల అడిషనల్ డీజీపీ మహేష్ ఎం భగవత్ , టూరిజం శాఖ ఎండి వి క్రాంతి, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి సిహెచ్ .ప్రియాంక, ఇతర పోలీసు అధికారులు ఈ సమన్వయ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... తొలిదశలో టూరిజం శాఖకు అవసరమైన 80 మంది పోలీసు సిబ్బందిని త్వరలో కేటాయిస్తామని తెలియజేశారు. సెప్టెంబర్ 27వ తేదీన జరగనున్న వరల్డ్ టూరిజం డే సందర్భంగా టూరిస్ట్ పోలీసుల వ్యవస్థ సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు– పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలైన అనంతగిరి, సోమశిల, రామప్ప, యాదగిరిగుట్ట, పోచంపల్లి, నాగార్జునసాగర్ ,బుద్ధవనం, భద్రాచలం, అమ్రాబాద్ తదితర ప్రాంతాలలో టూరిస్ట్ పోలీసులు పని చేస్తారని అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందేందుకు పోలీస్ శాఖ పర్యాటక శాఖకు పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. షూటింగ్ పర్మిషన్ల కోసం, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం పర్యాటక శాఖ విధి విధానాలను రూపొందించాలని డిజిపి సూచించారు. తద్వారా ఆయా కార్యక్రమాలకు భద్రత కల్పించడం పోలీస్ సిబ్బందికి సులభం అవుతుందని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం సినీ నిర్మతలు ముందుగా తెలియజేస్తే కార్యక్రమాలకు భద్రత కల్పించే సమయం దొరుకుతుందన్నారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టనునట్లు తెలిపారు. విదేశీ టూరిస్టులతో పాటు దేశంలో ఉన్న టూరిస్టులు విస్తృతంగా పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారని వారికి భద్రత కల్పించేందుకు టూరిస్ట్ పోలీసు అవసరం ఉందని తెలిపారు. ఆధ్యాత్మిక, మెడికల్, వినోదాత్మక పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చే వారి భద్రత కోసం టూరిస్ట్ పోలీసులను కేటాయించాల్సి ఉందన్నారు. హైదరాబాద్ అడిషనల్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, మల్టీ జోన్ –2 ఐజిపి తఫ్సీర్ ఇక్బాల్, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ గజరావు భూపాల్, రాచకొండ డిసిపి ఇందిర, ఏఐజి రమణ కుమార్, తదితరులు సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌ల కేసు

## దేశవ్యాప్తంగా 17 చోట్ల ఇడి సోదాలు

**హైదరాబాద్,ఆగస్ట్14(ఆర్ఎన్ఎ):** ఇల్లీగల్ బెట్టింగ్ యాప్ పరిమ్యాచ్ కేసులో హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా ఈడీ 17 చోట్ల సోదాలు చేపట్టింది. హైదరాబాద్‌తో పాటు– ముంబయి, సూరత్, దిల్లీ, నోయిడా, జైపుర్, మధురై, కాన్పుర్‌లలోను సోదాలు జరిగాయి. ఈసందర్భంగా పలు బ్యాంకు ఖాతాల్లోని రూ.110 కోట్లు– ఫ్రీజ్ చేసినట్లు– ఈడీ అధికారులు తెలియజేశారు. డిజిటల్ డాక్యుమెంట్లు–, మ్యూల్ ఖాతాల డెబిట్, క్రెడిట్ కార్డులు, డిజిటల్ పరికరాలను సైతం స్వాధీనం చేసుకొన్నామన్నారు. ముంబయి సైబర్ –క్రై–ం పోలీస్‌స్టేషన్‌లో పరిమ్యాచ్ డాట్ కామ్ పై నమోదైన కేసు ఆధారంగా మరో కేసు కూడా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వాహకులు పెట్టు–బడి పెట్టిన వారి నుంచి ఏడాదిలో రూ.3 వేల కోట్లు– కాజేసినట్లు– ఈడీ పేర్కొంది. మ్యూల్ ఖాతాల్లో నగదు ఉంచి తమిళనాడు మధురైలలో భారీగా నగదు విత్ డ్రా చేసినట్లు– గుర్తించింది. హవాలా రూపంలో డబ్బును యూకేకి పంపి అక్కడ క్రిప్టో కరెన్సీగా మార్చినట్లు– గుర్తించామని ఈడీ అధికారులు పేర్కొన్నారు.

# మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

**హైదరాబాద్, ఆగస్ట్ 14:** తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం లభించింది. ఆర్డినెన్స్ 3కి గవర్నర్ ఆమోదం లభించడంతో న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ ద్వారా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటుకు ఆమోదం లభించింది. మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ– మేయర్ల ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులకు సైతం ఓటు–హక్కు కల్పించేలా తెలంగాణ మున్సిపల్ చట్టంలోని సెక్షన్–20కి సవరణ చేశారు.

# మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

- అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే ఈ దుస్థితి
- ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే..
- ప్రభుత్వ తీరుపై కెటిఆర్, హరీష్







హైదరాబాద్, ఆగస్ట్ 14: వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు- దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, కేవలం ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం -0.44శాతం ఉండగా, జాతీయ సగటు-2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో -0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా 1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం తగ్గుదల మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీ-ఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమని.. క్లూలెస్ కాంగ్రెస్ పాలనలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోందని.. హోప్‌లెస్ గవర్నమెంట్, హోప్‌లెస్ గవర్నెన్స్ అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలు చూపించి మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ కల్పనకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆరోపించారు. గతంలో బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం ఐటీ-, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళ్లిందని, ఇప్పుడు ఆ రంగాలన్నీ కుదేలయ్యాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా ఉండడానికి తక్షణమే ఆర్థిక సంస్కరణలు, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించాలని సూచించారు. లేకపోతే, తెలంగాణ ఆర్థిక భవిష్యత్తు మరింత దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ పురోగతి పథంలో నడవాలంటే, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోవాలని కేటీ-ఆర్ హితవు పలికారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి కాంగ్రెస్ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక నిర్వహణలో వైఫల్యం చెందారని.. ఆయన ఆరోపించారు. రాష్ట్రం ప్రమాదకర ద్రవ్యోల్బణ స్థాయిలోకి ప్రవేశించిందని తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వరుసగా రెండో నెల కూడా ద్రవ్యోల్బణంలోకి జారుకుందని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఆర్థిక వ్యవస్థ రివర్స్ గేర్‌లో ఉందనడానికి ఇది ప్రమాదకరమైన సంకేతమని తెలిపారు. డిమాండ్ కుప్పకూలిపోతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్క నుండి చూస్తోందని విమర్శించారు. ఆరోగ్యకరమైన వృద్ధిని నిర్ధారించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ కూడా ద్రవ్యోల్బణాన్ని 2-6శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టు-కుందని సూచించారు. కానీ తెలంగాణ ఇప్పుడు 0 శాతం కంటే తక్కువగా ఉందని వివరించారు. గ్రామీణ, పట్టణ ద్రవ్యోల్బణం జూన్‌లో -0.93 శాతం ఉంటే.. జూలైలో -0.44 శాతానికి కు పడిపోయిందని పేర్కొన్నారు. ఇది విజయం కాదు.. ఇది ఆర్థిక రెడ్ అలర్ట్ ఆయన స్పష్టం చేశారు.



# యూపీలో మాఫియాకు చెక్

**యోగి ప్రభుత్వంపై ఎస్పీ ఎమ్మెల్యే ప్రశంసలు**

**ఎమ్మెల్యే పూజాపాల్ వ్యాఖ్యలపై అఖిలేశ్ ఆగ్రహం**

**పార్టీ నుంచి బహిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ**

**లక్నో, ఆగస్ట్ 14:** యూపీలో మాఫియా ఆగడాలపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉక్కుపాదం మోపుతున్నారని సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే పూజా పాల్ అభినందించారు. అయితే ఆమె ప్రశంసలపై ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారు. ఇక వివరాల్లోకి వెళితే.. తన భర్త బీఎస్పీ మాజీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ అహ్మద్‌ను సమాధి చేసిన యోగి ప్రభుత్వం, తన తోపాటు అనేక మంది మహిళా బాధితులకు న్యాయం చేసిందని పూజాపాల్ అన్నారు. అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై 24 గంటల పాటు- సాగిన సుదీర్ఘ చర్చలో పాల్గొన్న ఆమె.. నేరాల అదుపు కోసం తీసుకుంటున్న చర్యలపై రాష్ట్రం మొత్తం ముఖ్యమంత్రివైపే చూస్తోందన్నారు. నా భర్తను చంపింది ఎవరో అందరికీ తెలుసు. అతీక్ అహ్మద్ వంటి నేరగాళ్లపై అందరూ మౌనంగా ఉన్నప్పుడు అతడికి వ్యతిరేకంగా నా గళాన్ని వినిపించా. ఆ పోరాటంలో అలసిపోతున్న సమయంలో సీఎం యోగి నాకు న్యాయం చేశారు. నా వేదన విని న్యాయం చేసిన సీఎంకు కృతజ్ఞతలు. అతీక్ వంటి నేరగాళ్లపై తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. రాష్ట్రం మొత్తం నేడు ముఖ్యమంత్రిపై పూర్తి విశ్వాసంతో ఉందని పూజా పాల్ పేర్కొన్నారు. యూపీలో 2005లో బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్యకు గురికావడం అప్పట్లో సంచలనం రేపింది. పూజా పాల్‌ను వివాహం చేసుకున్న 10 రోజులకే ఆయన హత్యకు గురయ్యారు. అతీక్, అష్రాఫ్ దోషులుగా తేలారు. 2023 ఏప్రిల్‌లో ఓ కేసు విచారణ సందర్భంగా వైద్య పరీక్షల కోసం తరలిస్తున్న సమయంలో జర్నలిస్టుల్లా వచ్చిన ముగ్గురు వ్యక్తులు అతీక్, అష్రాఫ్‌ను తుపాకులతో కాల్చి చంపారు. అంతకు కొన్ని గంటల ముందే అతీక్ కుమారుడు అసద్ కూడా పోలీసు ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. అయితే మాఫియా ఆగడాలపై ఉక్కుపాదం మోపుతున్నారంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై ఎస్పీ ఎమ్మెల్యే పూజా పాల్ ప్రశంసలు కురిపించిన వ్యవహారం కాస్త స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ క్రమంలోనే గంటల వ్యవధిలోనే ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆమెపై చర్యలకు ఉపక్రమించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ పూజా పాల్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. తక్షణమే ఇది అమల్లోకి వస్తుందని ఓ ప్రకటనలో తెలిపారు.

# సింగపూర్ తెలుగు సభలకు కెటిఆర్‌కు ఆహ్వానం

**హైదరాబాద్, ఆగస్ట్14:** సింగపూర్‌లోని ప్రముఖ తెలుగు సాంస్కృతిక సంస్థ 'సింగపూర్ తెలుగు సమాజం' తన స్వర్ణోత్సవ వేడుకలకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ప్రధాన అతిథిగా ఆహ్వానించింది. ఆగస్టు 31వ తేదీన మెరీనా బే సాండ్స్ సింగపూర్ వేదికగా ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ మేరకు కేటీఆర్‌కు సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి అధికారికంగా లేఖ రాశారు. తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం సింగపూర్ తెలుగు సమాజం కృషి చేస్తుందని శ్రీనివాసరెడ్డి ఆ లేఖలో తెలిపారు. సింగపూర్‌లో ఉండే తెలుగు ప్రజల మధ్య ఐక్యత పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. తెలంగాణ సాంస్కృతిక, రాజకీయ వారసత్వానికి ప్రతినిధి అయిన కేటీ-ఆర్ రాక సింగపూర్ తెలుగు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొని తమ సంస్థకు గౌరవం ఇవ్వాల్సిందిగా ఆయన కేటీఆర్‌ను కోరారు. సింగపూర్ తెలుగు సమాజం ఆహ్వానాన్ని కేటీ-ఆర్ అంగీకరించారు.



# ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

- రాయబరేలిలో రాజీనామాచేసి పోటీ చేసే దమ్ముందా
- అక్కడ దొంగ ఓట్లతోనే రాహుల్ గెలవగలిగాడు
- అఖిలేశ్, డింపుల్, డైమండ్ హార్బర్, వయనాడ్‌లపై అనుమానాలు
- మీడియా సమావేశంలో రాహుల్ పై మండిపడ్డ ఎంపి రఘునందన్



**హైదరాబాద్, ఆగస్ట్ 14:** దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాలెట్ పేపర్ కాదని ఆ నాటి రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు-. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నామని అన్నారు. రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని.. బంగ్లాదేశ్ అక్రమ వలస దారులను గుర్తించి ఓటు తీసేస్తారనే భయపట్టుకుందన్నారు. రాహుల్ గాంధీ గెలిచిన రాయబరెలిలో 2 లక్షల ఓట్లపై అనుమానం ఉందని.. 71 వేల 977 ఫేక్ ఓటర్స్ ఉన్నారనన్నారు ఎంపీ రఘునందన్‌రావు. 92 వేల 447 మాస్ ఓటర్ నమోదు చేశారని... 54 వేల ఫేక్ బర్త్‌డే సర్టిఫికేట్‌లు పెట్టారని ఆరోపించారు. బెంగాల్‌లో డైమండ్ హార్బర్ నియోజకవర్గంపై, యూపీలో అఖిలేష్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంపై మాకు అనుమానాలున్నాయని రఘునందన్ అన్నారు. ఓడిపోతే ఈవీఎంల మీద బురదజల్లి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థలను కాంగ్రెస్ గౌరవించడం లేదు. ఆరోపణలు చేసే ముందు శాస్త్రీయంగా వ్యవస్థల మీద అధ్యయనం చేయాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు నిర్వహించాలి. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే కేసీఆర్ ఎట్లా ఓడిపోతారు. బంగ్లాదేశ్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో గోడ కట్టాలన్న ప్రతిపాదనను మమత బెనర్జీ తిరస్కరించారు. సరిహద్దు గోడ లేకపోవడం వల్లే బెంగాల్ ద్వారా చొరబాటు దారులు దేశంలోకి ప్రవేశిస్తున్నారు. కేటీఆర్‌కు ఎండదెబ్బ కొట్టి తిక్కతిక్కగా మాట్లాడుతున్నారు. కోర్టు తీర్పులు భాజపాకి ఎందుకు చెంప పెట్టు అవుతాయి. ఎమ్మెల్సీల రద్దుపై తుది తీర్పు ఉంది. తుది తీర్పు వచ్చాక చెంప దెబ్బ ఎవరికి తగులుతుందో చూద్దాం అని రఘునందన్‌రావు అన్నారు. తన నియోజకవర్గంలో కూడా రోహింగ్యలకి ఓటు ఇచ్చారన్నారు. ఫారిన్ ఆర్గనైజేషన్ లు ఏజెన్సీలు దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నాయని.. ఫండింగ్ చేస్తున్నాయన్నారు. దొంగ ఓట్లతో గెలిచారని కోర్టు చెబితే ఇందిరా గాంధీ ముఖం చూపించలేక కొంగు కప్పుకొని పోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించాలని సూచించారు.





# సిఎంతో అందెశ్రీ, రాహుల్ భేటీ

**హైదరాబాద్, ఆగస్ట్ 14:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ప్రముఖ కవి అందెశ్రీ, గాయకుడు రాహుల్ సిప్లింగంజ్‌లు వేర్వేరుగా కలిశారు. కేవలం మర్యాదపూర్వకంగానే కవి అందెశ్రీ,సింగర్ రాహుల్ సిప్లిగంజ్.÷-లు కలిశారు. వీరికి శాలువా కప్పి సిఎం అభినందించారు. ఇటీవల రాహుల్‌కు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అలాగే అందెశ్రీ గీతం తెలంగాణ గీతంగా అలరారుతోంది.

# బేంగబజార్‌లో కూలిన భవనం



**హైదరాబాద్, ఆగస్ట్ 14:** హైదరాబాద్‌లోని బేగంబజార్‌లో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఓ పురాతన భవనం కుప్పకూలింది. అయితే ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ భవనం శిథిలావస్థకు చేరుకొందని, దాన్ని కూల్చేయాలని గతంలోనే జీహెచ్ఎంసీ అధికారులు ఆ భవనం యజమానికి నోటీసులు ఇచ్చినా పట్టించుకోలేదు. బేగంబజార్‌లో ఇలాంటి పురాతన భవనాల్లోనే వ్యాపారులు ఇప్పటికీ దుకాణాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ రద్దీ ఎక్కువగా ఉండటంతో శిథిలావస్థకు చేరిన భవనాలను కూల్చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటివాటిపై బల్దియా అధికారులు కేవలం నోటీ-సులు ఇచ్చి వదిలేయడమే కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ప్రేలాపనలు మానండి

**పాక్ నేతలకు జైశ్వాల్ హెచ్చరిక**



**న్యూఢిల్లీ,ఆగస్ట్14 :** పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా, బాధాకరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని విదేశాంగ శాఖ తీవ్ర హెచ్చరికలు చేసింది. పాక్ నేతలు తమ నోటిని అదుపులో ఉంచుకోవాలని, లేకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ కారణంగా భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చాయి. రెండు దేశాల్లోనూ ఉద్రిక్తతలు ఇప్పుడే చల్లబడుతున్న నేపథ్యంలో పాక్ నేతలు కవ్వింపు చర్యలకు దిగుతున్నారు (శీషశ). అణుదాడికి దిగుతామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్, మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో సహా పలువురు నేతలు భారత్‌ను రెచ్చగొట్టే తరహాలో ప్రకటనలు చేస్తున్నారు. ఇటీవలి అమెరికాలో పర్యటనలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ (ఆప ఃషస).. భారత్‌పై అణు బెదిరింపులకు దిగారు. తమ అస్థిత్వానికి భారత్ ముప్పు తీసుకువచ్చే పరిస్థితి ఎదురైతే ప్రపంచంలో సగభాగాన్ని నాశనం చేస్తామంటూ బెదిరించారు. ఈ వ్యాఖ్యలకు భారత్ దీటుగానే కౌంటర్ ఇచ్చింది. తాజాగా కేంద్ర విదేశాంగ శాఖ కూడా తీవ్రంగా స్పందించింది.

# రాహుల్‌ను విమర్శించే అర్హత లేదు

**రఘునందన్ రావు వ్యాఖ్యలకు అద్దంకి కౌంటర్**



**హైదరాబాద్, ఆగస్ట్ 14 :** రాహుల్‌గాంధీని విమర్శించే అర్హత రఘునందన్ రావుకు లేదని, బిఆర్ఎస్ సహకారంతో ఎంపిగా గెలిచి హరీశ్‌రావుతో ఒప్పందం చేసుకొని రఘునందన్ రావు మెదక్ ఎంపి అయ్యారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఓ ప్రకటనలో ఆరోపించారు. నక్కకు నాగలోకానికి ఉన్న తేడా రఘునందన్ రావు, రాహుల్ గాంధీకి ఉందని ఆయన అన్నారు. పెద్ద వాళ్లపైన మాట్లాడితే పెద్ద వాడివి అయిపోతానని రఘునందన్ రావు అనుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రఘునందన్ రావుకు అంత సీన్ లేదని, రఘునందన్ రావుకు బిజెపిలో అంత బేస్ లేదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము రఘునందన్ రావుకు లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నిస్తుంటే రఘునందన్ రావు ఎందుకు ఉలిక్కి పడుతున్నారని ఆయన ప్రశ్నించారు. చనిపోయిన వాళ్లతో టి తాగే అద్భుత అవకాశం ఈసీ రాహుల్ గాంధీకి ఇచ్చిందని, చనిపోయిన వాళ్లు ఏకంగా సుప్రీంకోర్టులో ప్రత్యక్షమవుతున్నారని రాహుల్ గాంధీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఈసీ నీళ్లు మింగుతోందని వారి బండారం బయటపడుతుందన్న భయంతో బిజెపి నాయకులు న్నారని ఆయన అన్నారు. మీరెంత మాట్లాడినా ఉపయోగం లేదని, మీ కథను మా రాహుల్ గాంధీ ముగిస్తారని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

## సంపాదకీయం



# ఆత్మవిమర్శ చేసుకునే సమయమిది!

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వసంస్థలు ఆత్మవిమర్శ చేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయితీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇన్నేళ్లయినా ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇన్నేళ్లయినా ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఆస్తులు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధానం వృధా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాప్టర్లు ఎక్కి ఊరేగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రూ.2 బియ్యం ఇస్తే.. ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సరుకుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకుల అసమర్థతగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలతో ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇకపోతే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానంగానే చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలయితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబరు ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రసక్తి రాదు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డీ కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలకు దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘాని ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది. లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షి కమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది. శక్తివంతమైన ఎన్నికల పక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, జెర్రీ మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అసవరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల పక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిందే. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కబెట్టుకుం టూనే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది. అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రవిమర్శలు ఎదుర్కొంటోంది. ఇది ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్పష్టంగా చదువ గలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తోంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిషన్ పక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా పక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదా స్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కచ్చితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ, సబ్సిడీతో ఆహారం, ఇళ్ల నిర్మాణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లను, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఆకట్టుకునే సాధనాలుగా మారాయి. ఇలాంటి ఉచిత పథకాలపైనా ఇసి దృష్టి సారించాలి. ఈ పథకాలు పేదల స్థితిగతులను మెరుగుపరచేందుకే అని చెబుతున్నా అధికార,ప్రతిపక్షపార్టీలు మాత్రం వ్యూహాత్మకంగా ఎన్నికలే లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నాయి. ఓటర్ల జాబితా తారుమారు, జెర్రీ మాండరింగ్, ఇవిఎంలపై అనుమానాలు, సంక్షేమ పథకాల దుర్వినియోగాల ప్రభావం భారత ప్రజాస్వామ్య పక్రియ చట్టబద్ధతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతే ప్రజాస్వామ్యం లేదనే చెప్పాలి. ఎన్నికల వ్యవస్థ పక్షపాత ధోరణితో ఉందన్న ఆరోపణలకు ఇసి జవాబుదారీగా ఉండాలి. సమస్యలపై ఆరోపణలు రాగానే నిజాయితీగా నిలబడాలి. విమర్శలకు జవాబు ఇవ్వాలి. అప్పుడే మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు తక్షణ సంస్కరణలు అవసరం అన్న విషయం గుర్తిస్తేనే మనం మరింత బలంగా మనుగడ సాధించగలం.

# ప్రజలను అవమానించొద్దు

## 'ఓట్ చోర్' పదం వాడొద్దు

- ఆధారాలుంటే అఫిడవిట్ ద్వారా తెలియజేయాలి
- రాహుల్ విమర్శలకు ఈసీ మరోమారు ఘాటు జవాబు



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 14:** దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో 'ఓటు చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. తప్పుడు కథనాలకు కారణమయ్యే 'అసభ్యకర పదాలు' ప్రచారం చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. ఒక వ్యక్తి-ఒకే ఓటుకు సంబంధించిన నిబంధన తొలి ఎన్నికలు జరిగిన 1951-52 నాటి నుంచి అమల్లో ఉంది. ఏ ఎన్నికల్లోనైనా ఎవరైనా రెండుసార్లు ఓటు వేసినట్లు ఆధారాలు ఉంటే లిఖితపూర్వక అఫిడవిట్ ఎన్నికల సంఘానికి ఇవ్వండి. ఎటువంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లందర్నీ 'చోర్'గా పిలవడం సరికాదని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇటువంటి చెడు పదబంధాలు ప్రచారం చేయడం కోట్లాది మంది ఓటర్లు, లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిపై దాడిగా ఇసి అభివర్ణించింది. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్లు చోరీకి గురయ్యాయని ఇటీవల ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ పరిధిలో ఉన్న ఈ అసెంబ్లీ స్థానంలో ఓడిపోవడం వల్లే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అక్కడ ఓటమి పాలయ్యారన్నారు. వీటిపై స్పందించిన ఎన్నికల సంఘం.. ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఓటరు జాబితాల్లో తప్పిదాలకు సంబంధించి వివిధ అంశాలను లేవనెత్తుతూ ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేత విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. రాహుల్ ఆరోపణలను బిజెపి తిప్పికొడుతోంది. తాజాగా సోనియా పౌరసత్వానికి ముందే ఓటరు జాబితాలో పేరు చోటు చేసుకోవడాన్ని బిజెపి బయటపెట్టింది. ఓటమి పాలైన ప్రతిపక్షం నిరాశ నిస్పృహలతో చేసే విమర్శలుగా బిజెపి ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. ప్రజల తీర్పును కాంగ్రెస్ అవమానిస్తోందని రవిశంకర్ ప్రసాద్, దేవేంద్ర ఫడ్నవీస్ వంటి వారు ఆరోపించారు. అయినా బహుళ ప్రతిపక్ష పార్టీలు, పౌరసమాజం, స్వతంత్ర దర్యాప్తు సంస్థలనుంచి ఆందోళనలు పెరుగుతూనే ఉన్నాయి. మొదట ఇసిఐ యంత్రాలతో చదువగలిగే ఓటర్ల జాబితాలను విడుదల చేయాలి. స్వతంత్ర పరిశీలనకు సిసిటివి ఫుటేజీలను భద్రపరచడం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వడం, ఓటర్ల నమ్మకాన్ని పెంచేందుకు ట్యాంపర్ ప్రూఫ్ రికార్డులను అందించడంవంటి డిమాండ్లను ప్రతిపక్షాలు చేస్తున్నాయి. తటస్థ ఏజెన్సీల ద్వారా ఓటర్ల జాబితా థర్డ్ పార్టీ ఆడిట్‌లో లోపాలు గుర్తించి సరిదిద్దాలని కూడా అంటోంది. 1951 నాటి ప్రజాప్రాతినిధ్యం చట్టానికి చట్టపరమైన సంస్కరణలు కావాలని కోరుతోంది. ఎన్నికల మోసానికి కఠిన శిక్షలు విధించాలి.

# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

మొదటి పేజీ తరువాయి

మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దాని ని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడించలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానిం చారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడాని కి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసుబోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదేవిధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడించలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు- ఈసీ వెల్లడించింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.



# కాశ్మీర్‌లో భారీ క్లౌడ్ బరస్ట్

**శ్రీనగర్, ఆగస్ట్ 14:** జమ్మూకశ్మీర్ లోని చోసిటీలో గురువారం చోటుచేసుకున్న భారీ క్లౌడ్ బరస్ట్ పెను విషాదం నింపింది. మృతుల సంఖ్య అంతకంతకూ పెరిగే అవకాశంఉందని భావిస్తున్నారు. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో జరిగిన విషాదంలో ఇప్పటివరకు 46 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండటంతో.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు- సమాచారం. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి 167 మందిని కాపాడగా.. వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు- అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఘటనా స్థలంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులు, ఆర్మీ, స్థానిక వాలంటీర్లు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. కిశ్త్వాడ్ ప్రాంతంలోని చోసిటీలో ఆకస్మిక వరదలతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం అప్రమత్త మైంది.ప్రజలు, యాత్రికులకు సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు- చేసింది. ఐదుగురు అధికారులను కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంచింది. కిశ్త్వాడ్ జిల్లాలోని ప్రఖ్యాత మాచైల్ మాతా (చండీ)మందిరానికి వెళ్లే యాత్ర బేస్ పాయింట్ ఇదే. ఇక్కడే యాత్రికులు తమ వాహనాలు ఉంచి.. కాలి నడకన దర్శనానికి వెళ్తుంటారు. కిశ్త్వాడ్ ప్రాంతంలోని చోసిటీలో మెరుపు వరదలు చోటుచేసుకొన్నాయి. ఇది మాచైల్ మాత మందిర యాత్రకు బేస్ క్యాంప్. సహాయక కార్యక్రమాలు మొదలయ్యాయని సహాయ కమిషనర్ పంకజ్ శర్మ వెల్లడించారు. మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ చోసిటీ-లో క్లౌడ్ బరస్ట్‌లో భారీగా ప్రాణనష్టం చోటు- చేసుకొనే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నష్టం అంచనా వేయడం.. వైద్య సౌకర్యాలు కూడా వేగంగా ఏర్పాటు- చేస్తున్నారు. నా ఆఫీస్‌కు నిరంతరం అప్‌డేట్లు- అందుతున్నాయి. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం అని పేర్కొన్నారు. రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే చోసిటీ-కి తరలి వెళ్లాయి. అదనపు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లను సిద్ధం చేస్తున్నారు. మాచైల్ మాతా మందిరం సముద్ర మట్టానికి సుమారు 2,800 మీటర్ల ఎత్తులో ఉంది. జులై 25న ఈ యాత్ర మొదలైంది. జమ్మూ డివిజన్ నుంచి వేల సంఖ్యలో యాత్రికులు ఇక్కడకు వచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. ఈ పెను విషాదం నేపథ్యంలో మాచైల్ యాత్రను నిలిపివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. అక్కడ బుధవారం క్లౌడ్‌బరస్ట్‌లు చోటు- చేసుకొన్నాయి. శిమ్లా, లాహోల్-స్పితి ప్రాంతాల్లో చాలా నిర్మాణాలు కొట్టుకుపోయాయి. దాదాపు జాతీయ రహదారులతో సహా 300 మార్గాలను మూసివేశారు. శిమ్లాలోని విద్యుత్తు సరఫరా కార్యాలయం కూడా దెబ్బతింది. ఇక కుల్లు జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటు చేసుకొందని కలెక్టర్ వెల్లడించారు.
















# జగన్ ఇలాఖాలో టీడీపీ పాగా






మొదటి పేజీ తరువాయి

యుద్ధాలు.. సవాళ్లకు ప్రతి సవాళ్లు.. ఘర్షణల మధ్య సాగిన ఎన్నికలకు ప్రజలు తీర్పు వెలువరించారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై టీడీపీకి ప్రజలు నీరాజనం పట్టారు. 30 సంవత్సరాల తర్వాత పులివెందుల గడ్డపై టీడీపీ తన సత్తా చాటుతూ విజయభేరి మోగించింది. అలాగే ఒంటిమిట్టలోనూ.. టీడీపీ భారీ విజయం సొంత చేసుకుంది. అయితే ప్రస్తుతం జరిగింది జడ్పీటీసీ ఉపఎన్నిక మాత్రమే. ఏడాది మాత్రమే పదవీ కాలం ఉంటుంది. అయినా రాజకీయ పార్టీలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం చేశాయి. అందుకే ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పోటాపోటీగా సాగిన పులివెందుల ఉపఎన్నిక స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. జడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో 30 ఏళ్ల తర్వాత పులివెందుల గడ్డపై ఆమె విజయభేరి మోగించారు. వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. వైకాపాకు 683 ఓట్లు లభించాయి. స్వతంత్ర అభ్యర్థులు, కాంగ్రెస్‌కు 100 లోపు ఓట్లు- లభించాయి. ఈ ఉప ఎన్నికలో 74 శాతం ఓటింగ్ నమోదైందని అధికారులు తెలిపారు. ఈ స్థానానికి

తెదేపా, వైకాపా, కాంగ్రెస్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులతో కలిపి 11 మంది బరిలోకి దిగారు. ఈ ఎన్నికలో లతారెడ్డి గెలుపొందినందుకు రాష్ట్ర బిసి సంక్షేమశాఖా మంత్రి సవిత అభినందించారు. ఈ విజయం కోసం కష్టపడ్డ కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలోనూ తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. రెండు రౌండ్లలో కలిపి వైసీపీ అభ్యర్థి సుబ్బారెడ్డికి 6,351 ఓట్లు- రాగా.. టీడీపీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డికి 12,505 ఓట్లు- వచ్చాయి. టీడీపీ మెజారిటీ 6,154కు చేరింది. ఒంటిమిట్టలో టీడీపీ గెలవడంతో ఆ పార్టీ నేతలు టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు.

# 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశాం



**అమరావతి :** రెండు చోట్లా టీడీపీ ఘన విజయంపై సీఎం చంద్రబాబు స్పందించారు. కడప జిల్లా టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయి కాబట్టి.. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాగే ఒంటిమిట్ట గెలుపుపైనా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్నికల్లో కష్టపడి టీడీపీకి ఘన విజయాన్ని సాధించిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ ఘన విజయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీ-డీపీ అభ్యర్థి ఘన విజయంపై మంత్రులతో మాట్లాడారు. కడప జిల్లాలోని టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పులివెందుల కౌంటింగ్‌లో 30 ఏళ్ల తర్వాత ఓటు- వేశామని ఓటర్లు స్లిప్ పెట్టారని .. అంటే అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయనేది ప్రజలు గమనించాలని సూచించారు. టీడీపీ నేతలు పులివెందుల విజయంపై ప్రజలను చైతన్యం చేసే విధంగా మాట్లాడాలని మార్గ నిర్దేశం చేశారు. పులివెందులలో జగన్ రెడ్డి అరాచకాల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారని నొక్కిచెప్పారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ఓటు వేశారనేది ఏపీలో ప్రజలకు తెలియచేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయని కూడా చెప్పాలని మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు.

# పులివెందులలో ప్రజాస్వామ్యం ఖూనీ



**విజయనగరం :** పులివెందుల జెడ్పీటీ-సీ ఉప ఎన్నికలపై మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పులివెందుల ఎన్నికలను ప్రభుత్వం అపహాస్యం చేసింది.. ఎన్నికలు అంటే ప్రభుత్వానికి ఎందుకు భద్రతాభావం కలుగుతుందో చంద్రబాబు చెప్పాలని డిమాండ్ చేశారు. 14 నెలల్లో రాష్ట్రాన్ని ఉద్ధరించానని చెప్పుకునే చంద్రబాబుకే తన పాలనపై నమ్మకం లేదనే విషయం అర్థమవుతోందని పేర్కొన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డిని అదుపులోకి తీసుకుంటారు.. కానీ, మంత్రిని మాత్రం విచ్చలవిడిగా తిరగనిస్తారా? అని మండిపడ్డారు. ఇక, పోలీసులు, టీడీపీ కార్యకర్తలు ఓట్ల అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. దౌర్జన్యంతో గెలవాలని చూస్తే ప్రజలు చూస్తు ఊరుకోరు.. ఎన్నికల రోజును 'బ్లాక్ డే'గా మేము భావిస్తున్నామని బొత్స చెప్పుకొచ్చారు. ఇక, పులివెందులలో ప్రజాస్వామ్యం వచ్చిందని కూటమి నేతలు చెబుతున్నారు.. ఏమి వచ్చింది.. ఒక జెడ్పీటీ-సీ ఉంటే ఎంత, పోతే ఎం? అని మాజీమంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. కానీ, ఎన్నికల ప్రక్రియ జరిగిన తీరు మాత్రం అభ్యంతరకరమైనది.. చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యల్లో తప్పేముంది? అందులో టీ-డీపీ వాళ్లు చొక్కాలు చింపుకోవడానికి.. చంద్రబాబు అప్రజాస్వామిక విధానాలు చరిత్రలో నిలిచిపోతాయని చెప్పుకొచ్చారు. త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో.. మేము పోటీ- పడతామన్నారు. కాగా, ఉఏ స్థాయి అధికారి వచ్చి తలుపులు కొట్టడం ఏమిటి? అని ప్రశ్నించారు. దొంగ ఓట్లు- వేసిన వారిపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అని ఎమ్మెల్సీ బొత్స ప్రశ్నించారు. అయితే, 2029 ఎన్నికల కోసం మంత్రి పార్థసారథినీ కాచుకుని కూర్చోమని చెబుతున్నాను అని బొత్స సత్యనారాయణ అన్నారు. ఈవీఎంలు అయితే టాంపరింగ్, బ్యాలెట్ పేపర్ అయితే రిగ్గింగ్ చేస్తామని కూటమి నేతలు పరోక్షంగా సూచిస్తున్నారు.. ఇక, ఆంధ్రప్రదేశ్‌లో 12 శాతం ఓటింగ్ తేడా వచ్చింది.. దానిని రాహుల్ గాంధీ ఎందుకు ప్రస్తావించలేదో వైఎస్ జగన్ ప్రశ్నించారు.. తెలంగాణలో ఉన్నది చంద్రబాబు శిష్యుడు కనుక హాట్‌లైన్‌లో ఉన్నారేమో అన్న భావన జగన్‌ది అని ఆయన అన్నారు.

# తెనాలి ముంపు ప్రాంతాల్లో నాదెండ్ల పర్యటన



**గుంటూరు :** తెనాలి నియోజకవర్గంలోని వరద ముంపు ప్రాంతాల్లో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. కొల్లిపర మండలం కరకట్ట లంక ప్రాంతాలు, తెనాలి మండలం గోలి డొంక పంట పొలాలను పరిశీలించారు. పంట నష్టంపై రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ముంపునకు గురైన ప్రాంతాలు, పొలాల వివరాలను అధికారుల ద్వారా మంత్రి సేకరించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ఆకాల వర్షాలతో రైతులు కొంత ఇబ్బందులు పడుతున్నారు.. 5 నెలల్లో పడాల్సిన వర్షం 2 గంటల్లో పడటం వల్ల కొంత పంట నీట మునిగింది.. ఇప్పటి వరకు 14 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది.. ఇంకా పంట నష్టం వివరాలు రావాల్సి ఉంది.. కృష్ణ వరద నీరుకి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.. కొల్లిపర మండలంలో కొన్ని గ్రామాలు పంట నష్టం వాటిల్లింది.. ప్రభుత్వం రైతులను, కౌలు రైతులను కూడా ఆదుకుంటుంది.. విత్తనాలపై ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు అందిజేస్తామని మంత్రి నాదెండ్ల తెలియజేశారు. అయితే, ముంపు గ్రామాల్లో అన్ని రకాల నిత్యావసర సరుకులు వసతులు రెండు బోట్లు ఏర్పాటు- చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వర్షాల వల్ల ఆరోగ్య సమస్యలు రాకుండా ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు- చేస్తామని వెల్లడించారు. లంక గ్రామాలలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు సూచనలు చేశాం.. రెండు రోజులుగా భారీ వర్షాలతో జనం ఇబ్బందులు పడ్డారు.. ఇప్పటికే కృష్ణానది తీర ప్రాంతంలోని ప్రజలను అలర్ట్ చేశామన్నారు. లంక గ్రామాలలో ఎటు-వంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టామని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# పులివెందుల,ఒంటిమిట్టలపై వైకాపా లంచ్ మోషన్

## రీ పోలింగ్ జరపాలన్న అభ్యర్థనను తిరస్కరించిన హైకోర్టు

**అమరావతి :** వైఎస్సార్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ ఉప ఎన్నికలకు సంబంధించి వైకాపా దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో, ఒంటిమిట్టలోని 30 పోలింగ్ కేంద్రాల్లో రీ పోలింగ్ నిర్వహించాలని వైకాపా పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రీ పోలింగ్ అంశంపై ఈసీ నిర్ణయం తీసుకుంటుందని, ఈసీ నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలో వైకాపాకు ఘోర పరాభవం ఎదురైంది. పులివెందులలో తెదేపా అభ్యర్థి లతారెడ్డి 6,035 ఓట్ల మెజార్టీతో గెలిచారు. వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. వైకాపాకు 683 ఓట్లు- లభించాయి. స్వతంత్ర అభ్యర్థులు, కాంగ్రెస్‌కు 100 లోపు ఓట్లు- లభించాయి. ఈ స్థానానికి తెదేపా, వైకాపా, కాంగ్రెస్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 11 మంది పోటీ-పడ్డారు. పులివెందుల జడ్పీటీ-సీ ఉప ఎన్నికలో 74 శాతం ఓటింగ్ నమోదైంది. ఒంటిమిట్ట జడ్పీటీ-సీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి విజయం సాధించారు. ఈ ఉప ఎన్నికలో ముద్దుకృష్ణారెడ్డికి 12,780 ఓట్లు- రాగా, .. వైకాపా అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డికి 6,513 ఓట్లు- మాత్రమే వచ్చాయి. దీంతో తెదేపా అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,267 ఓట్లతో గెలుపొందినట్లు- ఎన్నికల అధికారులు ప్రకటించారు.

# ప్రజాస్వామ్యం గురించి మీరు మాట్లాడడమా?



**అమరావతి :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అసెంబ్లీకి వస్తారా..? రారా అన్నది స్పష్టత ఇవ్వాలని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. ప్రజాస్వామ్యం గురించి ఇప్పుడు మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి.. ముందు ఆ పార్టీ సభ్యులు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రజాస్వామ్య దేవాలయంకు ఆయన ఇచ్చే గౌరవం ఇదేనా? ఆ సభ్యులు ఇచ్చే గౌరవం ఇంతేనా? అని అయ్యన్న ఫైర్ అయ్యారు. వచ్చేనెల 17, 18 నుండి అసెంబ్లీ సమావేశాల జరగవచ్చు అని స్పీకర్ అన్నారు. భారత దేశంలో ఏ పౌరుడు అయినా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడితే బావుంటుంది.. కానీ, మాజీ ముఖ్యమంత్రి జగన్ మాట్లాడితే చాలా అసహ్యంగా ఉంటుందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఎన్ని అరాచకాలు జరిగాయి.. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రభుత్వం చేస్తుందని మాజీ సీఎం ఎలా అంటారు అని నిలదీశారు? ఆ రోజు అక్కడ ఒక్క నామినేషన్ వేయలేదు.. టీవీలో చూశాను సీఎంపై అలా మాట్లాడడం ఏంటి? నీకు మెంటల్ వచ్చిందా..? ఇది పద్ధతి కాదు అని హితవుచెప్పారు.. అసలు నీ పార్టీ ఎజెండా ఏంటి..? నీ ఆలోచన ఏంటి? అని ప్రశ్నించారు.. గొప్ప నాయకులే ఓడిపోతారు, గెలుస్తారు.. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ లాంటి నేతలే ఓడిపోయారు.. కానీ, పులివెందులలో ఎప్పుడైనా ఇన్ని నామినేషన్లు వేశారా? అని ప్రశ్నించారు. అంతేకాదు, ఇప్పుడు 11 నామినేషన్లు పడ్డాయని గుర్తుచేశారు. ప్రతి రోజు అసెంబ్లీలో మీ సభ్యుల కోసం 2 ప్రశ్నలు వస్తాయి.. 10 ప్రశ్నల్లో 2 ప్రశ్నలు మీ సభ్యులకు సంఖ్యాపరంగా కేటాయిస్తాం.. అయితే, వైసీపీ ఎమ్మెల్యేలు మాట్లాడుతున్నారు.. కానీ, ప్రశ్నించడానికి అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ మూలంగా రెండు ప్రశ్నలు వేస్ట్ అవుతున్నాయి.. ఆ రెండు ప్రశ్నలు మీరు రాకపోతే చెప్పండి.. ఆ ప్రశ్నలు మరో పార్టీకి కేటాయిస్తాం అన్నారు. సభ్యులు అందరూ అసెంబ్లీకి రావాలి అని కోరుతున్నా.. మీరు వస్తారా... రారా నాకు క్లారిటీ- ఇవ్వండి.. వీటిపై నేను నిర్ణయం తీసుకోవాలి.. మీ వల్ల ప్రశ్నలు మురిగిపోతున్నాయి అని ఫైర్ అయ్యారు స్పీకర్.. అసెంబ్లీలో చాలా కీలకం ప్రింటింగ్ ప్రెస్.. నేను స్పీకర్ గా వచ్చాక ప్రింటింగ్ ప్రెస్ అన్ని తుప్పు పట్టి ఉన్నాయి. ప్రభుత్వం ఫైనాన్స్ వాళ్లతో మాట్లాడి కొత్త మెషిన్ లు తెచ్చాం.. నూతనంగా వున్న టెక్నాలజీ ఉన్న మెషీన్ తీసుకున్నాం.. నిముషాల్లో కొన్ని వేల పేపర్ లు ప్రింట్ చేసే మెషీన్ ఇది.. ఆటోమేటిక్ మెషీన్ పనిచేస్తుంది. తక్కువ స్థలం లో మెషిన్ పెట్టుకోవచ్చు. దీనితో పాటు- కర్నూలులో ఒకటి.. విజయవాడ లో ఒకటి.. ప్రభుత్వ ముద్రణ చేసే ప్రెస్ లు ఉన్నాయి.. అవి తప్పుపట్టు ఉన్నాయి. వాటిని కూడా రెనోవేట్ చేస్తాం అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. గత ప్రభుత్వంలో 5 ఏళ్లలో కేవలం 75 రోజులు పనిదినాలు మాత్రమే నడిచాయి.. భారతదేశంలో ప్రతి అసెంబ్లీ తక్కువలో తక్కువ 60 రోజులు జరగాలి అని పాట్నాలో తీర్మానించాం.. కొత్త ప్రభుత్వంలో ఇప్పటికీ 31 రోజులు సమావేశాలు జరిగాయని తెలిపారు. పులివెందులలో ఓడారని జగన్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే అసహ్యం వేస్తోందన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అరాచకాలు చేశారని ఆరోపించారు. నామినేషన్లు కూడా వేయనీయ కుండా పాలించారని చెప్పారు. పులివెందుల ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు ఎక్కడిది? ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలు బాధాకరం. ప్రజాస్వామ్యవాదులంతా ఆ వ్యాఖ్యలను ఖండించాలి. సెప్టెంబర్ 17 లేదా 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి. జగన్, వైకాపా నేతలు ఇకనైనా అసెంబ్లీకి రావాలి. సమస్యలు అడగాల్సిన బాధ్యత ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాలకు వస్తారో? రారో ముందే స్పష్టత ఇవ్వాలి. వైకాపా అసెంబ్లీకి రాకుండా ప్రశ్నలు ఎందుకు వేస్తోంది? ప్రశ్నలు అడిగి సభకు రాకుండా సమయాన్ని వృథా చేస్తోంది. అసెంబ్లీకి రాకుండా ప్రశ్నోత్తరాలకు ప్రశ్నలు పంపుతామంటే కుదరదు. వస్తామంటే వైకాపాకు 2 ప్రశ్నలు కేటాయిస్తాం. రాకపోతే ఆ 2 ప్రశ్నలు ఇతర పార్టీలకు ఇచ్చేస్తామని అయ్యన్నపాత్రుడు తెలిపారు.

# బాబుతో రాహుల్‌ది హాట్‌లైన్ టచ్ అంటారా?

మొదటి పేజీ తరువాయి



రాజ్యాంగాన్ని కాపాడే పోరాటం రాహుల్‌దని అన్నారు. చంద్రబాబుతో రాహుల్ హాట్‌లైన్ టచ్ లేదని మేం నిరూపిస్తాం. జగన్‌కి దమ్ముంటే సవాల్‌ను స్వీకరించాలి. పచ్చ కామెర్లు సోకినోడి లెక్క ఉంది జగన్ తీరు. సొంత పార్టీ నేతలు తప్పుడు పనులు చేసి అరెస్ట్ అయితే పరామర్శకు జగన్ మాదిరిగా రాహుల్ వెళ్లడం లేదు. తెరవెనుక పొత్తులకు బ్రాండ్ జగనే. అందుకే అందరూ అలా ఉంటారని అనుకుంటున్నారు. జగన్‌దీ నీతి మాలిన రాజకీయం. మోదీకి వంగి వంగి దండాలు పెట్టారు. భాజపా తీసుకొచ్చిన అన్ని బిల్లులకు మద్దతిచ్చారు. మాణిక్యం ఠాగూర్ గురించి చాలా చులకనగా మాట్లాడి.. జగన్‌కు సభ్యత, సంస్కారం లేదని నిరూపించుకున్నారు. మాణిక్యం ఠాగూర్ అడిగిన సవాల్ పై మాత్రం చర్చ చేయలేదు. జగన్‌కి దమ్ములేదని అర్థమైంది. జగన్ మోదీకి హాట్‌లైన్‌లో ఉన్నాడు కాబట్టే దత్తపుత్రుడు అన్నాం. ఆయనకు దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లి ప్రశ్నించాలి. ఓటు- చోరీపై పార్లమెంట్‌లో వివాదం జరుగుతుంటే నోరు మెదపరు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ పోరాటం చేస్తుంటే విమర్శలు చేస్తారా ? మోదీకి మద్దతు ఇస్తున్నట్లు- మాట్లాడతారా ? మీదో పార్టీ...మీరొక నాయకుడని షర్మిల మండిపడ్డారు.

# ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు



**నాగపూర్ :** అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన జరిగిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్-పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగిందని గుర్తించాలని అన్నారు. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా భారత్ మారుతుందని గడ్కరీ పేర్కొన్నారు. భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పుర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు- విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు- ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

## వర్షం మాటున వ్యర్థ రసాయనాల విడుదల

**బొల్లారం, ఖాజిపల్లి పారిశ్రామిక వాడలో విచ్చల విడిగా వ్యర్థాల విడుదల**



**పటాన్ చెరు (జిన్నారం), ఆగస్టు 13, సమయం న్యూస్ :** సంగారెడ్డి జిల్లా బొల్లారం, ఖాజిపల్లి పారిశ్రామికవాడలలో కొద్దిగా వర్షం పడితే చాలు పరిశ్రమల వారు ఆ వర్షం మాటున ఇష్టానుసారంగా వ్యర్థ రసాయన జలాలను పంపింగ్ తో విడుదల చేస్తున్నారని గడ్డపోతారం,ఖాజీపల్లి వసూలు ఆరోపిస్తున్నారు. వర్షం నీటిలో రసాయన జలాలను కలిపి విడుదల చేయడంతో ఆ నీరు నేరుగా వాగుల ద్వారా చెరువులోకి చేరుతుంది. దీంతో చెరువుల పూర్తిగా కాలుష్యమయమై పోతున్నాయని వారన్నారు. దీంతో పంటలు,మత్స్య సంపదపై తీవ్ర ప్రభావం పడుతుందని స్థానిక మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ఘటనలపై గతంలో చాలాసమయల్లో పిసిబి అధికారులు పిర్యాదు చేసిన తూతు మంత్రంగా తనికీలు నిర్వహించి వదిలేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పొల్యూషన్ బోర్డ్ అధికారులు కాలుష్య కారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## భారీవర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**- జిన్నారం విద్యుత్ ఏ ఈ దుర్గాప్రసాద్**

**జిన్నారం, ఆగస్టు 14(ప్రజాదర్బార్) :** భారీ వర్షాలు భారీగా గాలులు విస్తాయన్న వాతావరణ హెచ్చరిక నేపథ్యంలో విద్యుత్ శాఖ ఏ ఈ దుర్గా ప్రసాద్ గురువారం ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల పై ఒక ప్రకటన విడుదల చేశారు. వర్షాలు గాలులు ఎక్కువగా వస్తున్నప్పుడు నీటి నిలువలు ఎక్కువగా ఉన్న చోట కరెంటు స్తంభాలను తాకరాదని ఆయన తెలిపారు. రైతులందరూ వారి విద్యుత్ మోటార్ల దగ్గర స్టాటర్ల దగ్గర జాగ్రత్తగా ఉండవలసిందిగా కోరడమైనది వర్షం గాలులు వచ్చే సమయంలో కరెంటు తీగల క్రింద కరెంటు స్తంభాల దగ్గర నిలబడి ఉ ఒడకూడదని ఆయన తెలిపారు ఎక్కడైనా కరెంటు లైన్లు తెగిపడి ఉన్నచో, స్తంభాలు విరిగిపడిన సంబంధిత లైన్ మెన్ లకి తెలియజేయవలసిందిగా ఆయన కోరారు భారీ వర్షాల కారణంగా ఎలాంటి విద్యుత్ సమస్యలు ఏర్పడిన మీ దగ్గరలోని సబ్ స్టేషన్ కు తెలియజేయవలసిందిగా ఆయన కోరారు.

## కోరిక తీర్చకపోతే నీ భర్తను, పిల్లలను చంపేస్తా..!


**మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు... చర్యలు ఎక్కడ...?**

**ఇండ్లలో పనిమనిషిని కూడా వదలని మూరులు..**




**శేరిలింగంపల్లి ఆగస్టు 14 సమయం న్యూస్. :** తన కోరిక తీర్చకపోతే, తనతో రాకపోతే, తన ఫోన్లు లిఫ్ట్ చేయకపోతే నీ భర్తతో పాటు పిల్లలను చంపేస్తా' అంటూ బెదిరిస్తున్న వ్యక్తిపై ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. వివరాల్లోకి వెళితే.. ఫిలింనగర్‌లోని బండారు బాల్‌రెడ్డినగర్ బస్తీలో నివసించే వివాహిత (35) హౌస్ కీపింగ్ పని చేస్తున్నది. ఇదే బస్తీలో నివసించే సి.రవికుమార్ అనే వ్యక్తి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా ఆమెతో ఫోన్‌లో మాట్లాడుతూనే పరిచయాన్ని అడ్డదారుల్లోకి నెట్టాడు. ఆమె పనిచేస్తున్న ప్రాంతానికి వెళ్లి తనతో పాటు బయటకు రావాలంటూ బెదిరించేవాడు. తన కోరిక తీర్చాలంటూ హెచ్చరించేవాడు. దీంతో ఆమె రవికుమార్ చేస్తున్న ఫోన్లకు సమాధానం ఇవ్వకపోవడంతో ఇటీవల ఆమెను వెంబడించసాగాడు. దీంతో ఆమె పని కూడా మానేసింది. అంతటితో ఊరుకోని నిందితుడు ఆమె భర్తకు కూడా ఫోన్ చేయసాగాడు. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు పెరిగాయి. బుధవారం మళ్లీ ఫోన్ చేసి హెచ్చరించాడు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిలింనగర్ పోలీసులు రవికుమార్‌పై బీఎన్ఎస్ సెక్షన్ 75 (2), 78, 351 (2) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముత్యం వారి వివాహ మహోత్సవం... వేడుకల్లో పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి ఆగస్టు 14 సమయం న్యూస్. :** శంకర్ పల్లి ముత్యం శంకరమ్మ.యాదయ్య యాదవ్ కుమారుడు చి.నరేందర్ యాదవ్ కూతురు నందిని వివాహం మహోత్సవం సందర్భంగా వధూవరులను బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ ఆశీర్వదించారు, ఈ సందర్భంగా భేరి మాట్లాడుతూ మీ దాంపత్య జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని బంధాలకు బంధుత్వాలకు విలువనిస్తూ అందరిని కలుపుకోకపోయి ఐక్యమత్యంతో జీవించాలని ఆశీర్వదించారు, వివాహ వేడుకలలో ముత్యపు రాములు యాదవ్, ముత్యపు మల్లయ్య యాదవ్, కే. నారాయణ యాదవ్, టి నరేష్ కుమార్, కే లవ కుమార్, కే సాయి కృష్ణ, ఏం నరేందర్, ఎం ప్రభు, ఎం శ్రీనివాస్, కే నాగేష్ కే వెంకటేష్, ఎం పాండు, జె సత్యనారాయణ యాదవ్, జె యాదయ్య యాదవ్, ముత్యం కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

# మూసీ నదిపై బ్రిడ్జిల నిర్మాణంలో కాంగ్రెస్ నిర్లక్ష్యాన్ని అలసత్వాన్ని ఎక్స్ వేదికగా ఎండగట్టిన కేటీఆర్

**హైదరాబాద్ ఆగస్టు14( సమయం న్యూస్) :** మూసీ నదిపై వంతెనల నిర్మాణం హైదరాబాద్ వాసుల చిరకాల కల. ఆ కలను నిజం చేయడానికి, బీఆర్ఎస్ ప్రభుత్వం 545 కోట్లు మంజూరు చేసి, యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించింది. మూసీ నదిపై వంతెనల నిర్మాణం ద్వారా హైదరాబాద్ వాసుల రాకపోకలను సులభతరం చేయడానికి, బీఆర్ఎస్ ప్రభుత్వం జనవరి 2022లో రూ. 545 కోట్లతో 15 వంతెనల నిర్మాణానికి మంజూరు చేసింది. ఈ వంతెనల పొడవు సుమారు 150-200 మీటర్లు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆ పనులన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయి. మూసీ నదిపై ఒక్క వంతెన కూడా ఇంకా పూర్తి కాలేదు.నిర్లక్ష్యం, అసమర్థత, చేతగానితనం - ఇవన్నీ కాంగ్రెస్ పాలనకు నిదర్శనంగా మారాయి.

ఇది పనికిమాలిన ప్రభుత్వం, పనికిమాలిన పాలన

[14/08, 11:30 am] Mahesh PRO to KTR

మొన్న జూరాల ప్రాజెక్టుకు ప్రమాదఘంటికలు



నిన్న మంజీరా బ్యారేజీకి పొంచి ఉన్న ముప్పునేడు సింగూరు డ్యామ్ కు మోగిన డేంజర్ బెల్స్ ఇతర ప్రాజెక్టులకు రిపేర్లు వస్తే తప్పులేదనట్టు ఫోజులు కొట్టే కాంగ్రెస్, బీజేపీ నేతలు.. కాళేశ్వరంపై మాత్రం బురదజల్లడం.. వాళ్ల దిగజారుడుతనానికి నిదర్శనంప్రా జెక్టులు కట్టాక రిపేర్లు వస్తుంటాయనే విషయాన్ని మభ్యపెట్టి కేవలం మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్లను బూచిగా చూపించి కమిషన్ల పేరిట కక్షగట్టడం అత్యంత దుర్మార్గంజూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు బలహీనంగా ఉన్న ఇతర గేట్ల రోప్ లను అలాగే గాలికొదిలేస్తే ప్రాజెక్టు నిలుస్తుందా ?హైదరాబాద్ జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీకి ప్రమాదం పొంచి ఉందని స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ నిపుణుల బృందం చేసిన హెచ్చరికపై సోయిలేకపోతే మంజీరాకు మనుగడ ఉ ఒటుందా ?ఇవాళ సింగూరు డ్యామ్ కు కూడా డేంజర్ బెల్స్ మోగుతున్నాయని అదే NDSA హెచ్చరికను కూడా అలాగే పెడచెవిన పెట్టి ప్రాజెక్టు భవితవ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తారా ?జూరాలకు, మంజీరాకు, సింగూరుకు ఒక న్యాయం.. మేడిగడ్డ బ్యారేజీకి మాత్రం మరో న్యాయం అంటే నాలుగు కోట్ల ప్రజలు ఊరుకోరు. అన్ని ప్రాజెక్టులకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేయాల్సిందే. ప్రజలు సాగు, తాగునీటి గోస తీర్చే ఏ ప్రాజెక్టునైనా కంటికి రెప్పలా కాపాడాల్సిందే..!

# రైతుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత - ఎమ్మెల్యే పోచారం

**బాన్సువాడ (సమయం న్యూస్) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంబాన్సువాడ గ్రామీణ మండలం బుడిమి గ్రామంలో 26.50 లక్షల రూపాయల తో నిర్మించిన బుడిమి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోదాంను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం మొదటి ప్రాధాన్యత ఇస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.రాష్ట్రంలో ఇప్పటివరకు 25 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల గోదాములు నిర్మించామని, ఇంకా 50 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం అవసరముందని తెలిపారు. రైతులకు పంట తర్వాత ధాన్యం నిల్వలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**తెలంగాణలోనే అత్యధిక వరిధాన్యం పండించే నియోజకవర్గం బాన్సువాడ...** బాన్సువాడ నియోజకవర్గం వ్యవసాయ ఉత్పత్తిలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. లక్ష ఎకరాలకుపైగా వరి సాగు జరగడంతో, గత ఏడాది బాన్సువాడలోనే అత్యధికంగా 3 లక్షల టన్నుల వరి ఉత్పత్తి నమోదైందని వివరించారు.



రైతుల సంక్షేమం కోసం సాగునీటి వసతుల విస్తరణ, కాలువల అభివృద్ధి, కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు వంటి పలు ప్రాజెక్టులను అమలు చేస్తున్నామని తెలిపారు. “నియోజకవర్గంలో ఎక్కడా సాగునీటి కొరత ఉండకుండా చర్యలు తీసుకున్నాం” అని స్పష్టం చేశారు.రైతుల భవిష్యత్తు బలోపేతం కోసం గోదాముల నిర్మాణం, మార్కెట్ సదు-పాయాల మెరుగుదల, ఎరువుల సమయానికి సరఫరా, వ్యవసాయ పరికరాల అందుబాటు వంటి పలు పథకాలతో తమ ప్రభుత్వం కృషి చేస్తోందని పోచారం శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో బుడిమి సొసైటీ అధ్యక్షులు గంగుల గంగారాం, మండల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# జోగిని వ్యవస్థ నిర్మూలనలో లవణం దంపతుల పోరాటం మరపురానిది





**- ఎమ్మెల్యే పోచారం**

**బాన్సువాడ ( సమయం న్యూస్):** బాన్సువాడ నియోజకవర్గంలోని రుద్రూర్ మండలం అక్బర్ నగర్ గ్రామంలో ఉన్న సంస్కార్ ప్రకృతి ఆశ్రమంలో, ప్రముఖ సంఘ సంస్కర్తలు స్వర్గీయ లవణం మరియు ఆయన సతీమణి శ్రీమతి హేమలత లవణం దంపతుల విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు, మంతెన సత్యనారాయణ హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ జోగిని వ్యవస్థ రూపుమాపడంలో లవణం దంపతులు చేసిన త్యాగం, కృషి, ఆత్మవిశ్వాసం చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందని ,ఒకప్పుడు అన్యాయానికి, అణచివేతకు గురైన అనేక మహిళలకు వారు స్వేచ్ఛ, గౌరవం తెచ్చారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం వీరిద్దరూ ప్రాణాంతకంగా పోరాడారని అన్నారు. జోగిని వ్యవస్థ నిర్మూలన కేవలం చట్టపరమైన విజయం మాత్రమే కాదని, ఇది సామాజిక చైతన్యం, మానవతా విలువల విజయం అని కొనియాడారు. లవణం హేమలత లవణం గారి స్ఫూర్తితోనే అనేక సామాజిక ఉద్యమాలు బలపడినాయని వారి విగ్రహం వారికి గౌరవ సూచికం మాత్రమే కాదు, రాబోయే తరాలకు స్ఫూర్తి చిహ్నం కూడా అవుతు ఒదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, సంస్కార్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, గ్రామస్థులు, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాజాగూడ ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు జీహెచ్ఎంసీ షోకాజ్ నోటీసు

- ప్రభుత్వ రహదారులపై పాఠశాల వాహనాలను అనధికారికంగా పార్కింగ్ చేయడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించడంతో షోకాజ్ నోటీసు
- షోకాజ్ నోటీసు జారీ చేసిన సెరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్
- నోటీసు అందిన మూడు రోజుల్లోపు లిఖిత పూర్వక వివరణను సమర్పించాలని పాఠశాల యాజమాన్యంకు డిప్యూటీ కమిషనర్ ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 14( సమయం న్యూస్). :** ఖాజాగూడలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యానికి సెరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ (జీహెచ్ఎంసీ) గురువారం షోకాజ్ నోటీసు జారీ చేశారు.

ప్రభుత్వ రహదారులపై పాఠశాల వాహనాలను అనధికారికంగా పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ రద్దీ ఏర్పడి, ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలగడంతో షోకాజ్ నోటీసు జారీ అందజేశారు. ఖాజాగూడలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల తన వాహనాలను శేరిలింగంపల్లిలోని ఖాజాగూడ వద్ద రోడ్డు పక్కన పార్క్ చేస్తోంది, దీని ఫలితంగా దాదాపు 500 మీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రభుత్వ రోడ్లపై అనధికారిక పార్కింగ్ ద్వారా పాఠశాల GHMC చట్టం, 1955 మరియు TG-bPASS చట్టం, 2020లను ఉల్లంఘించింది. తీవ్ర ట్రాఫిక్ జామ్ తో ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగించింది. GHMC చట్టం, 1955లోని సెక్షన్ 405 ప్రకారం, ఏ వ్యక్తి కూడా ప్రభుత్వ ఆస్తిని లేదా ప్రభుత్వ భూమిని బ్లాక్ చేయడానికి గాని , ఆక్రమించడానికి అనుమతించదు. ప్రజా రహదారులపై అక్రమ పార్కింగ్ నిషేధమే కాదు, బాధ్యుల పై జరిమానాలు, చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. అనుమతి లేకుండా పార్క్ చేసిన వాహనాలను వెంటనే తొలగించాలని , భవిష్యత్తులో పార్కింగ్ కోసం ప్రజా రహదారులను ఉపయోగించకుండా ఉండాలని జీహెచ్ఎంసీ ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యాన్ని ఆదేశించింది. నోటీసు అందిన మూడు రోజుల్లోపు లిఖిత వివరణను సమర్పించాలని కూడా పాఠశాలకు జీహెచ్ఎంసీ సూచించింది. ఈ విషయంలో విఫలమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసులో స్పష్టం చేశారు.

# సాంకేతికదన్నుగా. దోమలపై జీహెచ్ఎంసీ యంత్రాంగం సమరభేరి

- ముమ్మరంగా యాంటి లార్వా ఆపరేషన్లు
- మానవ జోక్యం లేని ప్రదేశాలలోనూ డ్రోన్ లతో స్ప్రేయింగ్

**హైదరాబాద్, ఆగస్టు 14 ( సమయం న్యూస్). :** సాంకేతికతదన్నుగా దోమల నివారణకు జీహెచ్ఎంసీ జీహెచ్ఎంసీ ముమ్మర ప్రయత్నాలు చేస్తుంది. తద్వారా గ్రేటర్ హైదరాబాద్ లో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి కేసులను తగ్గించేందుకు,వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు కృషి చేస్తుంది.కమిషనర్ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం అన్ని జోన్లు, సర్కిల్ ల పరిధిలో యాంటి లార్వా , యాంటి అడల్ట్ మాస్కిటో కార్యక్రమాలు అమలు చేస్తుంది. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా గుర్తించిన 4846 కాలనీల్లో నీటి నిల్వ ప్రదేశాలు, చెరువులు, బావులు, కుంటల్లో గాంబుసియా చేపలు, ఆయిల్ బాల్స్ విడుదల చేస్తూ దోమల వృద్ధి జరగకుండా చూస్తున్నారు. ఒక్కొక్క వార్డుకు ఒక ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం కాగా, ఏఎల్ఓ ఆపరేషన్లు, ఫాగింగ్, ఐఈసీ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. లోతట్టు ప్రాంతాలు , సెల్లార్లు, నిర్మాణ క్షేత్రాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తూ ఇండోర్ పైరిథ్రమ్ స్పేస్ స్ప్రే, లార్వల్ సర్వేలు చేపడుతున్నారు. ఒక్కో జోన్ కు ఒక్కో ఫ్లోట్ ట్రాష్ కలెక్టర్ల ద్వారా గుర్రపు డెక్కలను, కుళ్ళిన మొక్కల వ్యర్థాలను తొలగిస్తూ దోమలు వృద్ధి చెందకుండా చూస్తుంది.

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్.పి.

### సహాయక చర్యలపై సమీక్ష

**మహబూబ్ నగర్ ఆగస్టు14( సమయం న్యూస్). :** జిల్లాలో బుధవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా ప్రభావితమైన వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయ్, ఎస్.పి.డి.జానకి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ గురువారం పరిశీలించారు. భారీ వర్షం కారణంగా మినీ ట్యాంక్ బండ్ అలుగు పారి జడ్చర్ల పై ఓవర్ సర్వీస్ రోడ్డు పైకి వరద నీరు వచ్చిన ప్రాంతాన్ని,భూత్పూర్ మండలం శేరిపల్లి వద్ద నేషనల్ హైవే పై కోమటి కుంట చెరువు వర్షం నీటికి అలుగు పారి రోడ్డుపైకి ప్రవహించిన ప్రాంతాలను సందర్శించారు.అక్కడ అధికారులతో పరిస్థితిని సమీక్షించివరద నీరు తొలగించి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే,మున్సిపల్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్,ఎస్.పి.ఆదేశాలతో ఆయా శాఖల అధికారులు వరద నీరు తొలగించారు..తర్వాత జిల్లా కలెక్టర్అమర్ రాజా కంపెనీ కి వెళ్ళే తెగిన రోడ్డును పరిశీలించారు రోడ్డుకు తక్షణం మరమ్మత్తు చేపట్టి దారి క్లియర్ చేయాలని టి.జీ. ఐ ఐ సి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాలతో టి.జీ. ఐ ఐ.సి అధికారులు తక్షణ మరమ్మతు చర్యలు చేపట్టార మూసాపేట్ మండలంలో పోల్కంపల్లి గ్రామంను కలెక్టర్ సందర్శించారు.పోల్కంపల్లి వాగులో చిక్కుకున్న గొర్రెల కాపరులు,గొర్రెలను రక్షించే సహాయ చర్యలు పర్యవేక్షించారు వాగులో చిక్కుకున్న 10 మంది గొర్రెల కాపరులు, 800 గొర్రెలను సురక్షితంగా రక్షించిన రక్షణ బృందాలు %-% కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రశంసలుమూసాపేట మండలం పోల్కంపల్లి గ్రామ పరిధిలోని కప్పెట వాగు మరియు పెద్దమ్మ వాగు మధ్యలో ఉన్న ఎత్తైన ప్రదేశం బుధవారం రాత్రి 9 మంది గొర్రెల కాపరులు తమ 800 గొర్రెలతో చిక్కుకుపోయారు. రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా వాగుల నీరు వేగంగా పెరిగి రహదారి పూర్తిగా మునిగిపోయింది. వారిని కాపాడటం కోసం ముగ్గురు వెళ్లడం జరిగింది

ఈ విషయం గమనించిన గ్రామస్థులు తక్షణమే మూసాపేట పోలీస్ స్టేషన్ SI గారికి సమాచారం అందించగా, వెంటనే స్పందించిన SI గారు సంబంధిత ఫైర్ శాఖ అధికారులకు, SDRF, రెవెన్యూ శాఖ సిబ్బంది, రెండు పడవల సహాయంతో రక్షణ చర్యలు చేపట్టారు. అత్యంత జాగ్రత్తగా, సమన్వయంతో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా 9 మంది గొర్రెల కాపరులు మరియు 800 గొర్రెలను సురక్షితంగా రక్షించడం జరిగింది.

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి జానకి లు ఈ రక్షణ చర్యల్లో పాల్గొన్న పోలీసు శాఖ, ఫైర్ శాఖ అధికారులు, SDRF బృందం, రెవెన్యూ శాఖ సిబ్బంది మరియు TGFD సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందించారు.పరిస్థితుల్లో సమయస్పూర్తి, సమన్వయం మరియు ధైర్యంతో పనిచేసి ప్రాణాలను కాపాడటం జిల్లాకు గర్వకారణమని తెలిపారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు.పాటించాలి కలెక్టర్ భారీ వర్షాల కారణంగా జిల్లాలో వాగులు, చెరువులు, కుంటలు నిండి అలుగు పారుతున్నాయి..ప్రజలు క్రింది జాగ్రత్తలు ,సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు

అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రావద్దు.

వాగులు, చెరువులు, కుంటల దగ్గర తిరగకూడదు.

వరద ప్రవాహం ఉన్న ప్రాంతాలను దాటే ప్రయత్నం చేయరాదు.పశువుల కాపర్లు గొర్రెలు సురక్షిత ఎత్తైన ప్రాంతాలకు తరలించాలి.వాగులు,వంకల వద్దకు వెళ్ళి దాటించ వద్దుపశువుల కోసం తగినంత మేత, నీటి ఏర్పాట్లు ముందుగానే చేసుకోండి అత్యవసర పరిస్థితి వచ్చినా, తక్షణమే మీ స్థానిక పోలీస్ స్టేషన్ లేదా రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వండి.విద్యుత్ తీగలు తెగి పడితే వాటికి దగ్గర కావద్దు, వెంటనే పోలీస్/విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వండి.లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలించుకోవాలి.వర్షాల సమయంలో పిల్లలను బయట ఆడనివ్వరాదు

**చేపల వేటకు వెళ్లేవారికి:**భారీ వర్షాలు, గాలి వేగం ఉన్న సమయంలో నీటిలోకి వెళ్లకండి.వాగులు, నదులు ఉప్పొంగినప్పుడు పడవలతో ప్రయాణం చేయకండి.భద్రతా జాకెట్లు (Life Jackets) ఉపయోగించండి.. రైతులకుపంట పొలాలకు వెళ్లే ముందు వర్షం తీవ్రత, నీటి ప్రవాహం పరిస్థితిని పరిశీలించండి.పంటలు, ఎరువులు, విత్తనాలు మరియు వ్యవసాయ పరికరాలను ఎత్తైన ప్రదేశాలకు మార్చండి.

వరదల వల్ల నష్టాలను నివారించేందుకు డ్రైనేజీ మార్గాలను పరిశీలించండి..

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాసిన తెలంగాణ శాసన మండలి చైర్మన్

**హైదరాబాద్ ఆగస్టు14( సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు లేఖ రాశారు. మన ఊరు - మన బడి కార్యక్రమంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేయాలని లేఖ ద్వారా కోరిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బిల్లులు రాకపోవడంతో పనులు చేసిన చిన్న, కాంట్రాక్టర్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , తనని కలిసి వారి పరిస్థితిని వివరించుకున్నారని ఆయన చెప్పారు రాష్ట్రంలో మన ఊరు- మన బడి కార్యక్రమం కింద సివిల్ పనులు పూర్తయ్యాయని మరియు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు దీనిని ధృవీకరించారని , రాష్ట్రం అంతటా మన ఊరు-మన బడి కార్యక్రమం కింద పూర్తయిన సివిల్ పనులకు పెండింగ్ బిల్లులు రూ.361.350 కోట్లు ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని ఆయన లేఖాలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని చిన్న కాంట్రాక్టర్లు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల (స్కూల్ పేరెంట్స్ కమిటీ) అవసరాలను తీర్చడం చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య కాబట్టి, పెండింగ్‌లో ఉన్న రూ.361.350 కోట్ల బిల్లులను విడుదల చేయాలని కోరారు. చిన్న మరియు పేద కాంట్రాక్టర్లు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సభ్యులు చేతి రుణాలు తీసుకుని ఈ పనులను పూర్తి చేశారని, బిల్లులు రాకపోవడంతో నేడు వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన లేఖలో తెలిపారు. పైన పేర్కొన్న పరిస్థితుల దృష్ట్యా, మన ఊరు- మన బడి పథకం కింద రాష్ట్రం అంతటా పూర్తయిన సివిల్ పనులకు సంబంధించిన రూ.361.350 కోట్ల పెండింగ్ బిల్లులను అత్యంత ప్రాధాన్యతతో క్లియర్ చేయాలని గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారిని లేఖ ద్వారా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభ్యర్థించారు.

# 18న జిన్నారం గిరిజన గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు




**జిన్నారం,ఆగస్టు14(ప్రజాదర్బార్) :** హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలలోని గిరిజన సంక్షేమ గురుకులాల బాలుర, బాలికల విద్యాసంస్థల 5వ తరగతి నుండి 9 తరగతి వరకు ఖాళీగా ఉన్న పరిమిత సీట్లకు ఈనెల 18వ తేదీన సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు సంగారెడ్డి జిల్లా జిన్నారంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర విశ్వవిద్యాలయంలో స్పాట్ అడ్మిషన్ కొరకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని రీజనల్ కో ఆర్డినేటర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులు తమ సంబంధిత ధ్రువపత్రాలు(స్టడీ కండక్ట్ ధ్రువపత్రం, కుల దృవీకరణ పత్రం,2025 సంవత్సర ఆదాయ ధ్రువపత్రం, నివాసధ్రువపత్రం ,ఆధార్ కార్డుజిరాక్స్) రెండు జతల జిరాక్స్ కాపీలతో వివిధ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో సీట్లు పొంది, అడ్మిషన్ తీసుకోని విద్యార్థులు సంబంధిత అలాట్మెంట్ ఆర్డర్ కాపీ తో హాజరు కావాలని సూచించారు. విద్యార్థులకు గురుకులాల గైడ్లైన్స్ ప్రకారం సీట్ల కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. పూర్తి వివరాల కోసం జిన్నారం ప్రిన్సిపల్ 9848237238 నంబర్కు సంప్రదించవలసిందిగా కోరడమైనది.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



### జలమండలి విభాగం ద్వారా 8.50 లక్షలతో పనులు
### రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్

**పటాన్ చెరు(రామచంద్రాపురం), ఆగస్టు 14, సమయం న్యూస్ :**సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీలో 8.50 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు గురువారం రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్ శంకుస్థాపనలు చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని, 'మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్' ప్రోగ్రాంలో బస్తివాసులు, మహిళలు తెలపడం జరిగింది. జలమండలి విభాగం ద్వారా 8.50 లక్షల రూపాయలతో ఈరోజు సమస్య తీరపోతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మల్లేష్, చాకలి నరసింహ, సత్తయ్య, బసప్ప, జలమండలి సిబ్బంది ప్రవీణ్, నాయక్, యాదగిరి, శ్రీకాంత్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా ఉపాధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన వంగేటి ప్రతాప్ రెడ్డి



**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్టు 14, (సమయం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షునిగా రెండవసారి జిన్నారం గ్రామానికి చెందిన వంగేటి ప్రతాపరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవసారి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు కిషన్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు.నాపై నమ్మకం వుంచి నాకు అప్పగించిన బాధ్యతల ను పరిపూర్ణంగా నిర్వహిస్తానని ఆయన అన్నారు.జిల్లాలో ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ బలంగా ఉందని తెలిపారు. దేశంలో ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీని విజయపతంలో నడిపించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.

# పటాన్ చెరుల సియంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**పటాన్ చెరు, ఆగస్టు 14, సమయం న్యూస్ :**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంత మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం స్థానిక శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్లు,మున్సిపాలిటీలకు సంబంధించిన 41 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది పథకం ద్వారా మంజూరైన 16,57,500 రూపాయల విలువైన చెక్కులను అందజేశామన్నారు. ముఖ్యమంత్రి సహాయనిది పథకం ద్వారా ప్రతి నెల లక్షలాది రూపాయలు విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసి లను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నాము తెలిపారు . కార్యక్రమంలో వివిధ గ్రామాల లబ్ధిదారులు, నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు ప్రజాసేవలో తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త.

- బాధిత కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం !!



**శివంపేట్ ఆగస్టు 14 (సమయం న్యూస్) :** శివంపేట్ మండల్ పోతుల బోగూడ గ్రామంలో నిరుడి నర్సింలు తల్లి నీరుడి బాలమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.



ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పత్రాల ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,స్వామి గౌడ్,పందుల వెంకటేష్,గద్దె శ్రీకాంత్,గద్దె నెల్లూరు,వెంకటేష్,దుర్గయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ అందజేత.



**రాయపోల్,ఆగస్టు14:** మండల కేంద్రం రాయపోల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ గజ్వేల్ వారు రూ.10 వేలు విలువగల మైక్ సెట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల భజన ఉపాధ్యాయులు హనుమంతురెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఉపాధ్యక్షులు డాక్టర్ కుమారస్వామి, డి. సత్యనారాయణ, మల్లేశం గౌడ్, కోఆర్డినేటర్ పరమేశ్వర చారి, పిడి గోవర్ధన్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పటాన్చెరువు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

### - పార్లమెంట్ లో రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతు

**పటాన్ చెరు, ఆగస్టు 14, (సమయం న్యూస్) :** ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు పటాన్ చెరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షుడు కొల్కూరి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొల్లూరి నరసింహారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ బీహార్లో 65 లక్షల కోట్లను తొలగించినందున పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా పటాన్ చెరు పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించామని చెప్పారు. సుప్రీంకోర్టు ఆగస్టు 19వ తేదీలోగా బీహార్ లో తొలగించిన వాటి వివరాలను చిరునామాతో సహా గ్రామపంచాయతీ నోటీసు కోడిపైన అంటించాలని తీర్పు ఇవ్వడం కేంద్ర ఎన్నికల సంఘానికి చెంపపెట్టు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ




సర్పంచ్ సంజీవరెడ్డి పిసిసి కార్యదర్శి మతిన్ నాయకులు రవి ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, ప్రతాన్ సింగ్, మల్లేష్, సంజీవ్, అక్షిత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి స్మారకార్థం రక్తదాన శిబిరం

### బిఆర్ఎస్ శివంపేట్ మండల అధ్యక్షులు రాజా రమణా గౌడ్



**శివంపేట్ ఆగస్టు 14 ( సమయం న్యూస్ ) :** కీర్తిశేషులు స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా ఉదయం 10 గంటలకు నర్సాపూర్ లోని సాయి కంజర్ల ఫంక్షన్ హాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం , నర్సాపూర్ నియోజక వర్గంలోని పదవ తరగతి లో వివిధ మండలాల ప్రథమ స్థానం వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుంది. బిఆర్ఎస్ శివంపేట్ మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణా గౌడ్ మాట్లాడుతూ కార్యక్రమానికి మండలంలోని యువకులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు

# ఆసుపత్రుల పనితీరును మరింతగా మెరుగుపర్చాలి





### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్, ఆగస్టు 14( సమయం న్యూస్).:** ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు మరింతగా మెరుగుపడాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. వైద్య విధాన పరిషత్ పరిధిలో కొనసాతున్న జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై కలెక్టర్ గురువారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష జరిపారు. బోధన్ పట్టణంలోని జిల్లా ఆసుపత్రితో పాటు ఆర్మూర్, భీంగల్, ధర్పల్లి ఏరియా ఆసుపత్రులు, డిచ్పల్లి, వర్ని, మోర్తాడ్, కమ్మర్పల్లి, నవీపేట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్యులు, సిబ్బంది ఖాళీలు, వాటి భర్తీకి చేపట్టిన చర్యల గురించి జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డీ.సీ.హెచ్.ఎస్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖాళీల భర్తీ కోసం ఉన్నతాధికారులకు పంపిన ప్రతిపాదనలను పరిశీలించారు. రెగ్యులర్, కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఆయా ఆసుపత్రులలో కొనసాగుతున్న సివిల్ సర్జన్ లు, డిప్యూటీ సివిల్ సర్జన్ లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్ ల గురించి, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఇన్ పేషంట్, అవుట్ పేషంట్ సేవలు, శస్త్ర చికిత్సలు, డయాలసిస్ తదితర విభాగాల పనితీరును సమీక్షించారు. రెగ్యులర్ పోస్టుల నియామకం జరిగేంత వరకు తాత్కాలికంగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన వైద్యుల నియామకానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలని అన్నారు. కాగా, వర్ని, ధర్పల్లి తదితర ప్రాంతాల్లో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రుల భవన నిర్మాణాల పనులు వేగంగా , నాణ్యతతో జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, ఆయా ఆసుపత్రుల వైద్యాధికారులు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# వాహనాల కదలికల సమాచారం అందుబాటులో ఉండాలి

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

### ఐ సి సి సి కేంద్రాన్ని ఆకస్మికం గా తనిఖీ చేసిన మేయర్.



**వరంగల్ ఆగస్టు14( సమాసం న్యూస్). :** వాహనాల కదలికల సమాచారం అందుబాటులో ఉండాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐ సి సి సి కేంద్రాన్ని మేయర్ ఆకస్మికం గా తనిఖీ చేసి వాహనాల ట్రాకింగ్ నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ పోతన, బాల సముద్రం లో గల ట్రాన్స్ ఫర్ స్టేషన్ లలో చెత్త ను కోలవడానికి వేవింగ్ యంత్రాలను ఏర్పాటు చేయాలని శానిటేషన్ వాహనాల కదలికలకు సంబంధించిన సమగ్ర సమాచారం నిత్యం అందుబాటు లో ఉండాలని ఆదేశించిన మేయర్ ఎన్ని వాహనాలు చురుకుగా ఉన్నాయి? ఎన్ని చురుకుగా లేవు తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ జరగాలని జీ పి ఎస్ కు సంబంధించి వాహనాలలో మరమత్తులు అవసరం ఉంటే వెంటనే చేయించి పనిచేసేలా చూడాలని, చెత్త తరలింపు వాహనాలు ప్రతి రోజు 3 ట్రిప్పులు వేసేలా చూడాలని చెత్త తరలింపు తర్వాత వాహనాలు శుభ్రం చేసుకోవడానికి వీలుగా నల్లాల ఏర్పాటు చేయాలని ఇట్టి నిర్ధారణకు ఆ ప్రాంతం లో సి.సి కెమెరాలు,సెన్సార్లు ఏర్పాటు చేసి ఐ సి.సి సి కి అనుసంధానం చేయాలనిఫిల్టర్ బెడ్ లలో సి సి కెమెరాల ఏర్పాటు ఉండేలా చూడాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐ టి మేనేజర్ రమేష్ ఐ సి సి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ఆగస్టు14( సమయం న్యూస్) :** వర్షాల నేపథ్యంలో రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వీడియో కాన్ఫెరెన్స్ అనంతరం వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డితో కలిసి అన్ని శాఖల అధికారులతో రివ్యూ చేసి పలు ఆదేశాలు జారీ చేసారు.

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అన్ని శాఖల అధికారులు తు.చా. తప్పకుండ పాటించాలని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ శాఖ అధికారులు వారి పరిధిలో గల విధులను బాధ్యతలను సజావుగా నిర్వర్తించాలన్నారు. విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవన్నారు. కాజ్వేల మీద ఎవ్వరు ప్రయాణం చేయకుండా చూడాలని, చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలనీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. కరెంట్ స్తంభాలు వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధాన రహదారి వద్ద నీరు ఎక్కడ అయిన ఆగిపోతే వెంటనే స్పందించాలన్నారు. శిథిలావస్థ భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ఎవరు కూడా బయటకు రాకుండా చూడాలని, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ఇండ్ల నుండి బయటకు వచ్చి ఇబ్బందులు పడకుండా, టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయాలన్నారు. పొంగి పోర్లే వాగుల వద్ద ఎవరు వెళ్లకుండా చూడాలని, వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధులు ప్రబల కుండ జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 పని చేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు 7993103347, 040-23237416 సమాచారం అందించాలాని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలను తక్షణమే తెలియజేయలని, అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారన్నారు.

# “మామిడి మధుబన్” లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

**అదిలాబాద్ ఆగస్టు1( సమయం న్యూస్).:** వన మహోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సెకండ్ బెటాలియన్ యాపల్‌గూడలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన “మామిడి మధుబన్” లో 600 మామిడి మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐఏఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్, ముఖ్య అతిథులుగా పాల్గొనగా, సెకండ్ బెటాలియన్ కమాండెంట్ నితిక పంత్, ఐపీఎస్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, ఐపీఎస్ తదితర అధికారులు పాల్గొన్నారు.కలెక్టర్ రాజర్షి షా , ఇతర అధికారులు బెటాలియన్ ఆవరణలో “మామిడి మధుబన్” పేరుతో ఏర్పాటు చేసిన విస్తృత మామిడి తోటలో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.కార్యక్రమ అనంతరం, బెటాలియన్ సిబ్బందితో కలిసి అత్యవసర పరిస్థితుల్లో స్పందించగల శిక్షణ పొందిన వందమందితో ఎస్డిఆర్ఎఫ్ ఈ బృందం వరదల వంటి అత్యవసర సందర్భాల్లో ప్రజలకు సహాయం చేయడం కోసం ప్రత్యేకంగా శిక్షణ పొందిన డెమో ను తిలకించారు.అనంతరం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రభుత్వ ఆస్తుల రక్షణ తదితర అంశాలపై శిక్షణ పొందిన సిబ్బందిచే డెమో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ “జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు సిద్ధంగా ఉండేందుకు 24 గంటలూ అప్రమత్తంగా ఉండే బృందాలు సిద్ధంగా ఉండాలని. వర్షాలు, వరదలు, విపత్తుల సమయంలో వీరు ప్రజలకు అత్యవసర సహాయాన్ని అందించాలని పేర్కొన్నారు.

# కడెం ప్రాజెక్టు ను సందర్శించిన జిల్లా కలెక్టర్

- భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ ఆగస్టు14( సమయం న్యూస్). :** భారీ వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండితే అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కడెం ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, రాబోవు రోజుల్లో అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ప్రాజెక్టు అధికారులు భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాజెక్టు మట్టాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మేరకు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదలని సూచించారు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం, ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీరు, ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న నీరు, దిగువకు వదులుతున్న నీటి వివరాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని గేట్లను ఎత్తవలసిన పరిస్థితి ఏర్పడినట్లయితే, ప్రాజెక్టు దిగువన ఉన్న అన్ని గ్రామాలను అప్రమత్తం చేయాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో భారీ వర్షాలపై టామ్ టామ్ చేసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గేట్లను ఎత్తే ముందు ప్రజలకు తెలిసేలా పరిచేలా సైరన్ మోగించాలని సూచించారు. తప్పకుండా పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. ప్రాజెక్టు సమీపంలోకి ప్రజలను, చేపలు పట్టే వారిని, రైతులను, పశుకాపరులను,



సందర్శకులను, అనుమతించవద్దని అన్నారు. రాత్రి, పగలు అన్నివేళల అధికారులు, సిబ్బంది షిఫ్టులవారీగా ప్రాజెక్ట్ వద్ద ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలలో అలుగులు పారే ప్రదేశాలలో పోలీసు సిబ్బంది గస్తి కాయాలని అన్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉన్నారని, విపత్కర పరిస్థితులు ఎదురైతే ఎన్డిఆర్ఎఫ్ బృందం జిల్లాలో సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం ప్రాజెక్టు పవర్ హౌస్ లో ఏర్పాటు చేసిన స్క్రీన్ లో ప్రాజెక్టు పై అమర్చిన కెమెరాల ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా గమనించారు. ప్రతిక్షణం ఈ కెమెరాల ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలోనికి ప్రజలు ఎవరైనా వస్తున్నారేమో గమనిస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు. కడెం ప్రాజెక్టు సందర్శనలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ ప్రభాకర్, డిఎఫ్ఓ నాగిని భాను, ఎస్ఈ వెంకట రాజేంద్రప్రసాద్, ఈఈ విటల్, డిఈఈ లు నవీన్, వీరన్న, కె.గనేష్ ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీత న్యాలపల్లి విజయప్రకాష్



**జనగాం ఆగస్టు14( సమ యం న్యూస్).:** జాతీయ చేనేత ది నోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 7వ తేదీన హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన చేనేత దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అందించే శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు ను జనగామ వీవర్స్ కాలనీకి చెందిన న్యాలపల్లి విజయప్రకాష్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అవార్డు గ్రహీత న్యాలపల్లి విజయప్రకాష్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ను కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ ప్రకాష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి చౌడేశ్వరి, వీవర్స్ కాలనీకి చెందిన శ్రీరామ్ శ్రీనివాస్, బిర్రు సత్యనారాయణ,రచ్చ కృష్ణమూర్తి, వంగ యుగంధర్, బొంతపల్లి చిన్న, కాముని సమ్మయ్య పాల్గొన్నారు.

# భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- మండల అధికారులతో ఆయా మండలాల వారీగా వర్షాల వలన తలెత్తిన పరిస్థితులు,
- సహాయక చర్యలపై వెబెక్స్ సమావేశం నిర్వహించి సమీక్షించిన కలెక్టర్
- ఎటువంటి ఆస్తి,ప్రాణ,పశు నష్టం జరుగుకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ ఆగస్టు14( సమయం న్యూస్). :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు వచ్చే 2,3 రోజుల పాటు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. గత రెండు రోజులుగా వస్తున్న వర్షాల కారణంగా తలెత్తిన పరిస్థితులను గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, ఇరిగేషన్ శాఖ ఈ.ఈ.లు, మున్సిపల్ కమిషనర్లు, మండల తహసీల్దారులు, ఎం.పి.డి.ఓలు ఎం.పి.ఓలు,ఏం.ఈ.ఓ లతో వెబెక్స్ సమావేశం నిర్వహించి సమీక్షించి సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం రాత్రి జిల్లాలో భారీ వర్షం కురిసినట్లు తెలిపారు.వర్షాలు నేపథ్యంలో జిల్లా అధికారులు మండల అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ తమ తమ కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలని ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని, ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ మండల వారిగా మండలాల్లో వర్షాల కారణంగా తలచిన పరిస్థితులు అధికారులు తీసుకున్నాం సహాయక చర్యలు సమీక్షించి సూచనలు చేశారు. భారీవర్షాల కారణంగా రహదారులు దెబ్బతింటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు,వాగులు నిండి అలుగు పారి రోడ్లపైకి, ప్రవహించే అవకాశం ఉందని,అధికారులు ట్రాపిక్ అంతరాయం లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు పూర్తిగా నిండిన చెరువులు గండి పడే ప్రమాధం ఉందని ఇసుక బ్యాగులు,సామాగ్రి తో సిద్ధంగా ఉండాలని అన్నారు.చెరువులు,ప్రాజెక్ట్ లు నీటి మట్టం ఇరిగేషన్ అధికారులు పరిశీలించి క్షేత్ర స్థాయిలో ఇరిగేషన్ అధికారులు అందుబాటు లో ఉండాలని అన్నారు.లో కాజ్ వేల వైపు ట్రాఫిక్ వెళ్లకుండా బారికేడింగ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువులు, కుంటలు,నీటి ప్రవాహం ఉన్న చోట పశువుల కాపరులు వెళ్లకుండా టామ్ టామ్ ద్వార చాటింపు చేయాలని కలెక్టర్ సూచించారు.జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా అవగాహన కలిగించాలని ఆదేశించారు.వరద కారణంగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని ఆదేశించారు.సహాయక శిబిరాలకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. వర్షం,స్థానిక పరిస్థితులను అనుసరించి పాఠశాలలు, అంగన్ వాడి లకు ఎం.ఈ. ఓ.లు,అంగన్ వాడి సూపర్ వైజర్ లు స్థానికంగా సెలవు ప్రకటించాలని కలెక్టర్ ఆదేశించారు.వర్షాల కారణంగా డెంగ్యూ,అతిసార కేసులు నమోదు అవుతున్నట్లు,వైద్య ఆరోగ్య సిబ్బంది తగిన వైద్య చికిత్స అందించాలని అన్నారు.మున్సిపాలిటీ లు,గ్రామాల్లో డెంగ్యూ ప్రబలకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని, అంటే లార్వా ఆపరేషన్,నీరు నిల్వ ఉండకుండా చూడా లని,మున్సిపల్, పంచాయతీ శాఖ అధికారులను ఆదేశం చారు.క్లౌడ్ బర్స్టింగ్ జరిగే పరిస్థితి ఎదుర్కునే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు.రహదారి తెగి పోయి,రాక పోకలు అంతరాయం ఉండే గ్రామాల్లో గర్భిణీ స్త్రీలు ఉంటే వారికి వైద్య సేవలు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ నరసింహారెడ్డి, జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఎరువుల గోదాం ను ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారుపోచారం శ్రీనివాస్ రెడ్డి,

**బాన్సువాడ ఆగస్టు14( సమయం న్యూస్). :** బాన్సువాడ గ్రామీణ మండలం బుడిమి గ్రామంలో 26.50 లక్షల రూపాయల (SDF & సొసైటీ)నిధులతో నిర్మించిన బుడిమి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోదాంను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు, రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ శ్రీ కాసుల బాలరాజు గారు పాల్గొన్న బుడ్మి సొసైటీ అధ్యక్షులు శ్రీ గంగుల గంగారాం గారు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, ప్రజలు

# ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ.



**రాయపోల్,ఆగస్టు14:** రాయపోల్ మండలం రా సాగర్ ప్రైమరీ పాఠశాలలో 88 మంది విద్యార్థులకు గురువారం విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో మండల విద్యాధికారి సత్యనారాయణరెడ్డి చేతులమీదుగా స్పోర్ట్స్ యూనిఫామ్ పరిసరి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శైలజ, హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, రాజకుమార్, జర్నలిస్ట్ మన్నె గణేష్, శ్రీకాంత్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ జిజ్ఞాస హైస్కూల్ లో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు.

- గోపిక,కృషుడి వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు.









**రాయపోల్,ఆగస్టు13:** గజ్వేల్ జిజ్ఞాస హైస్కూల్ లో బుదవారం ముం దస్తుగా శ్రీ కృష్ణా జన్మా ష్టమి వేడుకలు ఘనంగా నిర్వ హించారు.వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యా ర్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలు గోపిక`లు,రాధలుగా బాలురు శ్రీ కృష్ణుడుగా వేష ధారణలతో చూపరులను ఆకట్టుకున్నా రు. రాధా ,కృష్ణ జీవిత చరిత్రలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి వారికి అవగాహన కల్పించారు.వెన్నకుండలతో బాలబాలికల హడావిడి ముచ్చ టగొలిపి ంది, పిల్లనగ్రోవితో చిన్నారుల ఆట, పాటలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వరద సహాయక చర్యల కోసం జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలు విడుదల

- భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు

**ఖమ్మం, ఆగస్టు14 : ( సమయం న్యూస్ )**

వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సీఎస్ కే. రామకృష్ణారావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు.

మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని , వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద పరిస్థితుల పై ముఖ్య మంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయల చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు.వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. రోడ్ డ్యామేజ్, క్యాజ్ వే ల డ్యామేజ్, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ల డ్యామేజ్ ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. వైద్యపరంగా అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బందికి ఎటువంటి సెలవులు ఇవ్వరాదని, సెలవుల్లో ఉన్న వారిని రీకాల్ చేయాలని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలకు ఒక ప్రిన్సిపల్ కార్యదర్శి స్థాయి అధికారిని నియమించి, పర్యవేక్షణ చేస్తున్నట్లు అన్నారు. ఎక్కడ అనుకోని సంఘటనలు జరిగిన ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ బృందాలను ప్రాపర్ గా వినియోగించాలన్నారు. వచ్చే వరద పరిస్థితి ముందుగా తెలుసుకుంటే, నష్ట నివారణ చర్యలు పకడ్బందీగా చేపట్టవచ్చని అన్నారు. ప్రభుత్వం ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సన్నద్ధంగా ఉందని తెలిపారు. కలెక్టర్ స్థాయిలో పరిష్కరించే సమస్యలు ఉంటే పరిష్కరించాలని, ఆపై ఉన్నతాధికారులకు పంపితే త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని మంత్రి అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు సమస్యలు లేవని, ఆకేరు, మున్నేరు, పాలేరు, వైరా, లంకాసాగర్ లు నిలకడగా ఉన్నాయని, పొరుగున ఉన్న మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో వర్షపాతాన్ని బట్టి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించామన్నారు. రేపు, ఎల్లుండి వాతావరణ ప్రభావాన్ని బట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు. కల్వర్టు లు, క్యాజ్ వేల దగ్గర ప్రజలు దాటకుండా చూడాలని, చెరువులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి అన్నారు. సిఎస్ కే. రామ కృష్ణారావు మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచన ప్రకారం మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లాలో ఎన్ని రోడ్లు, క్యాజ్ వే లు బ్లాక్ అయినది నివేదిక సమర్పించాలన్నారు. అందరూ మండల అభివృద్ధి అధికారులు, తహసీల్దార్ లు, మునిసిపల్ కమిషనర్లు వారి వద్ద అందుబాటులో ఉన్న వరద సహాయక పరికరాల వివరాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ డ్యామేజ్, పవర్ కట్ జరిగిన ప్రదేశాల వివరాలు ఇవ్వాలన్నారు. జిల్లాలోని అన్ని చెరువులు సర్ ప్లస్ స్థాయిలో ఉండరాదని, గరిష్టంగా 85 నుండి 90 శాతం నీరు ఉండేలా చూడాలన్నారు. ఎస్డిఆర్ఎఫ్ మరో టీమ్ జిల్లాకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ఫీవర్ సర్వే ప్రారంభించాలని, పరీక్షలు ర్యా%డం గా చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఎస్ఇ శ్రీనివాసా చారి, ఎం. వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా అగ్నిమాపక, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# రోజ్ వాటర్‌ను చర్మంతోపాటు శిరోజాల సంరక్షణకు ఇలా ఉపయోగించండి..

## అద్భుతమైన ఫలితాలు వస్తాయి..!

చర్మ సౌందర్యాన్ని మెరుగు పరుచుకునేందుకు మార్కెట్‌లో మనకు అనేక రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. చాలా మంది సహజసిద్ధమైన ప్రొడక్ట్స్‌ను వాడేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఎందుకంటే వీటి వల్ల చర్మంపై ఎలాంటి నెగెటివ్ ఎఫెక్ట్స్ పడకుండా ఉంటాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇక అలాంటి ఉత్పత్తుల్లో రోజ్ వాటర్ కూడా ఒకటి. దీన్ని అనేక సౌందర్య సాధన ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తుంటారు. గులాబీ పువ్వుల రెక్కలను నీటితో కలిపి డిస్టిలేషన్ అనే ప్రక్రియ ద్వారా రోజ్ వాటర్‌ను తయారు చేస్తారు. ఇందులో చర్మాన్ని సంరక్షించే అనేక గుణాలు ఉంటాయి. యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు రోజ్ వాటర్‌లో ఉంటాయి. కనుక దీన్ని కేవలం చర్మానికే కాకుండా జుట్టుకు కూడా వాడవచ్చు. రోజ్ వాటర్ ను ఎలా వాడితే ఏమేం ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.





**మొటిమలు, మచ్చలకు..**

రోజ్ వాటర్ చర్మానికి చక్కని రంగు అందించడంతోపాటు చర్మాన్ని శుద్ధి చేసే క్లీన్సర్‌గా కూడా పనిచేస్తుంది. ఇందుకు గాను చల్లని రోజ్ వాటర్ లో కాటన్ ప్యాడ్‌ను ముంచి దాంతో ముఖం, మెడ, చేతులపై సున్నితంగా మర్దనా చేసినట్లు రాయాలి. రాత్రి పూట ఇలా చేసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తుంటే చర్మం చక్కని రంగును పొందుతుంది. ముఖంపై ఉండే మొటిమలు, ముడతలు, మచ్చలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. చర్మం పీహెచ్ స్థాయిలను నిర్వహించడంలో రోజ్ వాటర్ అద్భుతంగా పనిచేస్తుంది. చర్మంపై అదనంగా ఉండే నూనెను తగ్గిస్తుంది. చర్మ రంధ్రాల్లో ఉండే దుమ్ము, ధూళి, మృత కణాలను తొలగించి చర్మాన్ని శుభ్రం చేస్తుంది. ఇక రోజ్ వాటర్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి కనుక దీన్ని వాడితే చర్మంపై ఉండే ఎరుపు దనం, వాపులు తగ్గిపోతాయి. మొటిమలకు కూడా పనిచేస్తుంది. డెర్మటైటిస్, ఎగ్జిమా వంటి చర్మ సమస్యలకు సైతం రోజ్ వాటర్ అద్భుతంగా పనిచేస్తుంది.

**కళ్ల కింద ఉండే వాపులు, డార్క్ సర్కిల్స్‌కు..**

కొన్ని చుక్కల రోజ్ వాటర్‌ను మీరు వాడే మాయిశ్చరైజింగ్ క్రీమ్ లేదా ఆయిల్‌లో కలిపి ఆ మిశ్రమాన్ని రాత్రి పూట ముఖానికి రాయాలి. మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. దీంతో ఉదయాన్నే మీ ముఖం తాజాగా కనిపిస్తుంది. ముఖం కాంతివంతంగా మారుతుంది. తేమగా కూడా ఉంటుంది. కళ్ల కింద ఉండే వాపులు సైతం తగ్గిపోతాయి. ముఖంపై ముడతలు ఉన్నవారు ఈ చిట్కాను పాటిస్తుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. చల్లని రోజ్ వాటర్‌లో కాటన్ ప్యాడ్‌లను ముంచి వాటిని కళ్లపై 10 నుంచి 15 నిమిషాల పాటు పెట్టుకోవాలి. ఇలా రోజూ చేయాలి. దీని వల్ల కళ్ల కింద ఉండే వాపులు, డార్క్ సర్కిల్స్ తగ్గిపోతాయి. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అందంగా కనిపిస్తాయి. ముల్తానీ మట్టి లేదా శనగపిండిలో కొద్దిగా రోజ్ వాటర్ కలిపి ఫేస్ ప్యాక్‌లా తయారు చేసి ముఖానికి అప్లై చేయవచ్చు. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా చేయడం వల్ల ముఖంపై చర్మ రంధ్రాల్లో ఉండే దుమ్ము, ధూళి, మృత కణాలు తొలగిపోయి ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది. ముఖానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది.

**శిరోజాల సంరక్షణకు..**

కేవలం చర్మానికే కాకుండా జుట్టుకు కూడా రోజ్ వాటర్ పనిచేస్తుంది. రోజ్ వాటర్‌ను కొద్దిగా తీసుకుని దాన్ని నేరుగా జుట్టుకు రాసి 30 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. దీని వల్ల శిరోజాలు మృదువుగా మారి కాంతివంతంగా కనిపిస్తాయి. చక్కని సువాసన కూడా వస్తాయి. అలాగే మెంతుల పొడిలో రోజ్ వాటర్ కలిపి పేస్ట్‌లా చేసి దాన్ని శిరోజాలకు పట్టించాలి. 30 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. దీని వల్ల తలలో ఉండే దురద, చుండ్రు తగ్గుతాయి. జుట్టు రాలడం తగ్గిపోతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. మేకప్‌ను తొలగించేందుకు కూడా రోజ్ వాటర్ పనిచేస్తుంది. రోజ్ వాటర్‌ను కొద్దిగా తీసుకుని దానికి అంతే మోతాదులో కొబ్బరినూనె లేదా బాదం నూనె కలిపి ఆ మిశ్రమాన్ని మేకప్ తొలగించేందుకు వాడవచ్చు. ఇలా రోజ్ వాటర్‌ను చర్మం, శిరోజాలకు వాడి అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చు.



# కూల్‌డ్రింక్స్ తాగే పిల్లలకు ఫ్యాటీ లివర్..!

నేటి కాలంలో ఫ్యాటీ లివర్ ఒక సాధారణ వ్యాధిగా మారింది. ఈ వ్యాధి ఇప్పుడు పిల్లలు, యువతలో వేగంగా వ్యాపిస్తోంది. ముఖ్యంగా నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (NAFLD) బారిన పడే పిల్లల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఇందుకు ప్రధాన కారణం చెడు ఆహారపు అలవాట్లు. ముఖ్యంగా జంక్ ఫుడ్, కూల్ డ్రింక్స్, ఎక్కువసేపు కూర్చునే అలవాటు ఈ వ్యాధి వచ్చేందుకు అతిపెద్ద కారణాలని కాలిఫోర్నియాలోని హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ నుండి శిక్షణ పొందిన గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ హెచ్చరిస్తున్నారు. మీరు మీ పిల్లలకు క్రమం తప్పకుండా పేస్ట్రీలు, శీతల పానీయాలు లేదా కుకీలు వంటి చక్కెర ఆహారాలను అందిస్తున్నట్లయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోవాలి.

**NAFLD అంటే ఏమిటి?**

NAFLD అనేది ఒక వ్యక్తి మద్యం తాగకపోయినా లేదా చాలా తక్కువగా తాగినప్పటికీ కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. ఇలాంటి జీవక్రియ సక్రమంగా ఉండదు. ఈ స్థితినే స్టీటోటిక్ లివర్ డిసీజ్ (MASLD) అని కూడా అంటారు. ఈ వ్యాధి తరచుగా ప్రారంభ దశల్లో లక్షణరహితంగా ఉంటుంది. కాబట్టి దీనిని నిశ్శబ్ద వ్యాధి అని కూడా అంటారు. దీనిని సకాలంలో గుర్తించకపోతే, ఇది నాన్-ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్ (NASH) లేదా స్టీటోహెపటైటిస్ (MASH) గా మారవచ్చు. కొన్ని సందర్భాల్లో లివర్ ఫైబ్రోసిస్, సిర్రోసిస్, లివర్ క్యాన్సర్‌కు కూడా కారణమవుతుంది.

**లక్షణాలు ఏమిటి?**

NAFLD ప్రారంభ దశలో చాలా మందికి ఎటువంటి లక్షణాలు కనిపించవు. పరీక్షలు చేసినప్పుడు మాత్రమే బయటపడుతుంది. కొన్ని సందర్భాల్లో స్థిరమైన అలసట, అనారోగ్యంగా అనిపించడం, ఉదరం కుడి ఎగువ భాగంలో నొప్పి లేదా భారంగా అనిపించడం వంటి సంకేతాలు కనిపించవచ్చు.

హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్‌లో శిక్షణ పొందిన గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు పిల్లలకు ఎక్కువ స్వీట్లు తినిపించడం ప్రమాదకరమని చెప్పారు. పేస్ట్రీలు, శీతల పానీయాలు, కుకీలు వంటివి చక్కెరతో నిండి ఉంటాయి. ఇందులో 50% గ్లూకోజ్, 50% ఫ్రక్టోజ్ ఉంటాయి. గ్లూకోజ్ శరీరానికి శక్తిని అందిస్తుంది. కానీ అదనపు ఫ్రక్టోజ్ కాలేయంలో కొవ్వుగా మారుతుంది. ఇది కొవ్వు కాలేయానికి దారితీస్తుంది. చికిత్స చేయకపోతే, సిర్రోసిస్ వంటి తీవ్రమైన స్థితిలో కాలేయ మార్పిడి అవసరం కావచ్చు.


**ఎలా నివారించాలి?**

NAFLDని నివారించడానికి జీవనశైలి మార్పులు అవసరం. మీరు సమతుల్య, పోషకాలున్న ఆహారం తీసుకోవాలి. తృణధాన్యాలు, ఆకుపచ్చని కూరగాయలు, పండ్లు, తక్కువ కొవ్వు ఉన్న పాల ఉత్పత్తులు, ఆరోగ్యకరమైన నూనెలు, ప్రోటీన్లు రోజువారీ ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. అదనపు చక్కెర, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని నివారించండి. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అవసరమైతే అధిక బరువును తగ్గించుకోండి.

# డార్క్ సర్కిల్స్‌తో ఇబ్బందులు పడుతున్నారా..?

## అయితే ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించండి..!

డార్క్ సర్కిల్స్ సమస్య అనేది ప్రస్తుతం చాలా మందికి కామన్ అయిపోయింది. ఇవి వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. జన్యు పరమైన సమస్యలు ఉండడం, వయస్సు మీద పడుతుండడం, నిద్రలేమి, నీళ్లను తగినంతగా తాగకపోవడం, కళ్లపై ఒత్తిడి అధికంగా పడడం, అలర్జీలు, సూర్య కాంతిలో ఎక్కువ సేపు గడపడం, ఇతర జీవనశైలి సంబంధ విషయాలు డార్క్ సర్కిల్స్ వచ్చేందుకు కారణం అవుతాయి. డార్క్ సర్కిల్స్ వస్తే ఒక పట్టాన తగ్గవు. దీంతో వాటిని తగ్గించుకునేందుకు నానా తంటాలు పడుతుంటారు. కేవలం స్త్రీలకే కాకుండా పురుషులకు కూడా ఈ సమస్య వస్తుంటుంది. అయితే ఇందుకు ఖరీదైన చికిత్సలు చేయించుకోవాల్సిన పనిలేదు. మన ఇంట్లో లభించే పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.



**ఐస్ క్యూబ్స్..**

డార్క్ సర్కిల్స్‌ను తగ్గించడంలో ఐస్ క్యూబ్స్ ఎంతగానో పనిచేస్తాయి. కళ్ల కింద రక్త నాళాలను ప్రశాంతంగా మారుస్తాయి. దీంతో ఆ భాగంలో రక్త సరఫరా మెరుగు పడి కళ్ల కింద ఉండే వాపులు, డార్క్ సర్కిల్స్ తగ్గిపోతాయి. ఇందుకు గాను ఒక శుభ్రమైన వస్త్రంలో కొన్ని ఐస్ క్యూబ్స్ వేసి వాటితో కళ్ల కింద 10 నుంచి 15 నిమిషాల పాటు సున్నితంగా మర్దనా చేయాలి. ఇలా రోజూ చేస్తుంటే డార్క్ సర్కిల్స్ త్వరగా మాయమవుతాయి. ముఖం అందంగా మారి కాంతివంతంగా కూడా కనిపిస్తుంది. చాలా మందికి నిద్ర లేకపోవడం వల్ల కూడా డార్క్ సర్కిల్స్ వస్తుంటాయి. కనుక రోజుకు కనీసం 7 నుంచి 8 గంటల పాటు నిద్రపోతే చాలా వరకు డార్క్ సర్కిల్స్ వాటంతట అవే తగ్గిపోతాయి. నిద్ర వల్ల కళ్ల కింద ఉండే చర్మం మరమ్మత్తులకు గురవుతుంది. కొత్త కణాలు ఏర్పడుతాయి. దీంతో డార్క్ సర్కిల్స్ తొలగిపోతాయి. కనుక కచ్చితంగా తగినన్ని గంటలపాటు నిద్రించాలి.

**కీరదోస..**

కీరదోస ముక్కలు కూడా ఈ సమస్య నుంచి మనల్ని బయట పడేస్తాయి. ఇందుకు గాను కీరదోసను అడ్డంగా చక్రాల్లా 2 ముక్కలు కట్ చేసి వాటిని ఒక్కో కంటిపై ఉంచాలి. 10 నుంచి 15 నిమిషాల పాటు రోజూ ఇలా చేస్తుంటే కళ్ల కింద ఉండే వాపు తగ్గిపోతుంది. డార్క్ సర్కిల్స్ పూర్తిగా తొలగిపోతాయి. కీరదోసలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, సిలికా చర్మాన్ని సంరక్షిస్తాయి. కనుకనే డార్క్ సర్కిల్స్ తగ్గిపోతాయి. అలాగే టీ బ్యాగ్స్ ను కూడా ఉపయోగించవచ్చు. కాఫీ, టీ లేదా గ్రీన్ టీ బ్యాగ్స్‌ను ఉపయోగించిన తరువాత వాటిని ఫ్రిజ్‌లో 20 నుంచి 30 నిమిషాల పాటు ఉంచి చల్లార్చాలి. అనంతరం వాటిని కళ్లపై 10 నుంచి 15 నిమిషాల పాటు ఉంచాలి. ఇలా చేయడం వల్ల అందులో ఉండే కెఫీన్, యాంటీ ఆక్సిడెంట్లు డార్క్ సర్కిల్స్‌ను తొలగిస్తాయి. రోజూ ఇలా చేస్తుంటే తప్పక ఫలితం ఉంటుంది.

**బాదంనూనె..**

బాదంనూనెలో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. చర్మానికి కాంతిని ఇస్తుంది. రాత్రి పూట నిద్రించే ముందు కళ్ల కింద కొద్దిగా బాదం నూనె రాయాలి. మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే డార్క్ సర్కిల్స్ పూర్తిగా తొలగిపోతాయి. ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది. అలాగే విటమిన్ ఇ ఆయిల్ కూడా ఇలాగే పనిచేస్తుంది. దీన్ని కూడా రాత్రి పూట కళ్ల కింద రాయవచ్చు. లేదా బాదంనూనె, విటమిన్ ఇ ఆయిల్ రెండింటినీ కలిపి కొన్ని చుక్కల చొప్పున తీసుకుని ఆ మిశ్రమాన్ని కూడా కళ్ల కింద రాయవచ్చు. దీంతోనూ సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే రోజూ తగినన్ని నీళ్లను తాగడం వల్ల కూడా చర్మం తేమగా ఉంటుంది. డార్క్ సర్కిల్స్ ఏర్పడకుండా నివారించవచ్చు. సూర్యకాంతిలో బయటకు వెళ్లేటప్పుడు కళ్ల కింద, ముఖానికి ఎస్‌పీఎఫ్ 30 లేదా అంతకన్నా ఎక్కువ విలువ కలిగిన సన్ ప్రొటెక్షన్ క్రీమ్‌ను రాసుకోవాలి. దీంతోనూ డార్క్ సర్కిల్స్ తొలగిపోతాయి. ఇలా కొన్ని సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు.

# గుట్టుగా సచిన్ కుమారుడి నిశ్చితార్థం!



భారత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ ఓ ఇంటివాడు కాబోతున్నాడా..? ఇన్ ఫాక్ట్ ఆ దిశగా తొలి అడుగు వేసేశాడా..? మీడియాలో ఇందుకు సంబంధించిన ఒక అంశం హల్చల్ చేస్తోంది. తాజాగా ఒక ప్రైవేట్ కార్యక్రమంలో అర్జున్ నిశ్చితార్థం జరిగిందని కథనాలు వెలువడ్డాయి. వ్యాపారవేత్తల కుటుంబానికి చెందిన సానియా చందోక్ అనే యువతితో అర్జున్ ఎంగేజ్మెంట్ జరిగిందని సోషల్ మీడియాలో కోడై కూస్తోంది. సానియాతో అర్జున్ ఉన్న ఫోటోలను షేర్ చేస్తూ పలువురు కంగ్రాట్స్ చెబుతున్నారు. అయితే దీనికి సంబంధించి అటు టెండూల్కర్ ఫ్యామిలీ కానీ, ఇటు చందోక్ ఫ్యామిలీ గానీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో ఈ అంశం హాట్ టాపిక్ గా మారింది. ముంబైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలే ఈ సానియా.. వీళ్లకు చాలా వ్యాపారాలు ఉన్నాయి. హాస్పిటాలిటీ, ఫుడ్ ఇండస్ట్రీలో సంస్థలు ఉన్నాయి. ప్రముఖ కాంటినేంటల్ హోటల్, బ్రూక్లీన్ క్రీమరీ సంస్థలను ఈ కుటుంబమే నిర్వహిస్తోంది. ఇక అర్జున్ తోపాటు అతని సోదరి సారాతో సానియా కలిసి ఉన్న ఫోటోలను నెటిజన్లు సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ చేస్తూ, కంగ్రాట్స్ చెబుతున్నారు. ఏదేమైనా త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ది గ్రేట్ సచిన్ కొడుకైనప్పటికీ, అర్జున్ కెరీర్ అంతంతమాత్రంగానే నడుస్తోంది. 26వ పడిలో ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అంతర్జాతీయంగా అరంగేట్రం చేయలేదు. నిజానికి ఐపీఎల్లోనే తను ఏమీ నిరూపించుకోలేదు. మెగా టోర్నీలో ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్నాడు. బేసిగ్గా లెఫ్టార్మ్ పేసర్ అయినప్పటికీ, బ్యాటింగ్ కూడా చేయగలడు. 2023లో ముంబై తరపున అరంగేట్రం చేసిన అర్జున్.. ఆ సీజన్ లో నాలుగు మ్యాచ్ లే ఆడి నిరాశపర్చాడు. ఆ తర్వాత సీజన్ కు తనను ముంబై రిటైన్ చేసుకోగా, కేవలం ఒక్క మ్యాచ్ లోనే ఆడి వికెట్ లెస్ గా నిలిచాడు. ఇక 2025లో తనను తిరిగి ముంబై జట్టే రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. ముంబై టీమ్ మెంటార్ గా సచిన్ ఉండటంతోనే అర్జున్ ను ఆ జట్టు కొనుగోలు చేసిందనే చర్చ కూడా ప్రచారంలో ఉంది. ఇక డొమెస్టిక్ క్రికెట్ లో గోవాకు ఆడే అర్జున్.. 17 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ల్లో 37 వికెట్లు తీశాడు. 532 పరుగులు కూడా సాధించాడు. అలాగే 24 టీ20లు ఆడి 27 వికెట్లతో పాటు 119 పరుగులు కూడా చేశాడు. అలాగే 18 లిస్ట్ ఏ (వన్డే)లు ఆడి, 25 వికెట్లు తీశాడు. 102 పరుగులు చేశాడు. తన ఆటను చూస్తే, సమీప భవిష్యత్తులో టీమిండియాకు ఆడే అవకాశం లేదని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## లియాండర్ పేస్ తండ్రి కన్నుమూత



హాకీ దిగ్గజం, ప్రముఖ టెన్నిస్ ప్లేయర్ లియాండర్ పేస్ తండ్రి వేస్ పేస్ (80) కన్నుమూశారు. ఆగస్టు 12న తీవ్ర అనారోగ్యంతో కోల్కతా లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన ఆయన, చికిత్స పొందు తూ తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నట్టు సమాచారం. 1972 ఒలింపిక్స్లో కాంస్య పతకం సాధించిన భారత హాకీ జట్టులో వేస్ పేస్ సభ్యుడిగా ఉన్నారు. కుమారుడు లియాండర్ పేస్ టెన్నిస్లో అద్భుత విజయాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నారు. తుదిశ్వాస విడిచిన వేస్ పేస్? 1972 ఒలింపిక్స్లో కాంస్య పతకం గెలుచుకున్న భారత హాకీ సభ్యుడు. వెస్?కు గత ఏప్రిల్లో 80 ఏళ్లు నిండాయి. మాజీ హాకీ దిగ్గజాన్ని కోల్పోవడంతో క్రీడా ప్రపంచం విచారంలో మునిగిపోయింది. హాకీతో పాటు, అతను క్రికెట్, ఫుట్బాల్ , రగ్బీ కూడా ఆడాడు. అద్భుతమైన క్రీడా వృత్తికి అతీతంగా మార్గదర్శకుల్లో ఒకరిగా వెస్ను అభిమానులు గుర్తుంచుకుంటారు. గోవాలో జన్మించినప్పటికీ, ఆయన తన జీవితంలో ఎక్కువ భాగం కోల్కతాలో గడిపాడు. తన క్రీడా జీవితం తర్వాత అతడు స్పోర్ట్స్ మెడిసిన్ చదివాడు. అతడు స్పోర్ట్స్? అడ్మిన్?స్ట్రేషన్?లో కూడా పనిచేశాడు. అతడి ముఖ్యమైన సేవలలో ఒకటి డోపింగ్ నిరోధక అధికారిగా భారత క్రికెట్ నియంత్రణ మండలి లో ఉంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ డేవిస్ కప్ జట్టుతో కూడా అతడు పనిచేశాడు. 1996-2002 వరకు రగ్బీ ఫుట్బాల్ యూనియన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా కూడా పనిచేశాడు. ఏథెన్స్ 2004 ఒలింపిక్స్లో భారత హాకీ జట్టుకు జట్టు వైద్యుడిగా కూడా పనిచేశాడు. ముఖ్యంగా, వెస్ కుమారుడు లియాండర్ కూడా 1996 అట్లాంటా ఒలింపిక్స్లో కాంస్యం గెలుచుకున్నాడు. "నిజమైన క్రీడా దిగ్గజం డాక్టర్ వెస్ పేస్ మరణించారు. మైదానంలో, వెలుపల ఆయన సాధించిన విజయాలు తరతరాలకు స్ఫూర్తినిచ్చాయి. 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్ కాంస్య విజేత జట్టు సభ్యుడిగా, ఆయన భారతదేశం గర్వపడేలా చేశారు. ఆయన వారసత్వం ఎప్పటికీ నిలిచి ఉంటుంది" అంటూ హాకీ ఇండియా రాసుకొచ్చింది.

## చెన్నై సూపర్ కింగ్స్ చాలా లక్కీ: ఏబీ డివీలియర్స్

సౌతాఫ్రికా యువ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ ఆస్ట్రేలియాపై సూపర్ సెంచరీ సాధించాడు. ఆస్ట్రేలియా వేదికగా మరారా క్రికెట్ గ్రౌండ్లో ప్రత్యర్థి జట్టుతో జరుగుతున్న రెండో టీ20లో ఈ సఫారీ కుర్రాడు అద్భుతంగా ఆడాడు. కేవలం 41 బంతుల్లోనే తన కెరీర్ లో తొలి సెంచరీ నమోదు చేసి ఔరా అనిపించాడు. బ్యాటింగ్కు దిగిన మొదటి 25 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన.. బ్రెవిస్ ఆ తర్వాత ఆడిన తక్కువ బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. మొత్తంగా 56 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో చెలరేగి 125 పరుగులు చేసి నాటౌట్గా నిలిచాడు. ఈ సెంచరీ తో తాను ఒక స్టార్ బ్యాటర్ అని నిరూపించుకుంటూ డెవాల్డ్ బ్రెవిస్. అయితే ఈ సఫారీ కుర్రోడు బ్యాటింగ్ కు ఫిదా అయిన దిగ్గజ బ్యాటర్ ఏబీ డివిలియర్స్ ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేశాడు. ఈ యువ క్రికెటర్ పై ప్రశంసలు కురిపిస్తూనే ఇతడిని ఐపీఎల్ వేలంలో వదిలేసిన జట్లకు చురకలు అంటించాడు. కాంట్రాక్ట్ ను వదులుకున్న 9 ఐపీఎల్ జట్టు వారి దురదృష్టకరమని అన్నాడు. కేవలం చెన్నై సూపర్ కింగ్స్ జట్టు చాలా లక్కీ అని డివిలియర్స్ పేర్కొన్నాడు. వేలంలో డివాల్డ్ బ్రెవిస్ ని తీసుకోవడానికి ఐపీఎల్ లోని ఇతర జట్టుకు కూడా అవకాశం వచ్చిందని డివిలియర్స్ అన్నాడు. కానీ అతనిపై ఎవరు ఆసక్తి చూపకపోవడంతో చెన్నై సూపర్ కింగ్స్ అతడిని వేలంలో కొనుగోలు చేసింది. అయితే అతను ఐపీఎల్ లో పెద్ద మాస్టర్ అయ్యే అవకాశం ఉందని ఏబీ డివిలియర్స్ తన ఎక్స్ ఖాతాలో చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ గత 18వ ఎడిషన్ లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు దారుణంగా విఫలమైంది. అయితే ఆ జట్టులో బ్రివిస్ ఒక వరంలా దొరికాడు. జూనియర్ ఎబి డివిలర్స్ గా అతనికి పేరు ఉంది. మెగా ఆక్షన్ లో ఒక్క జట్టు కూడా తనపై ఆసక్తి చూపలేదు. కానీ ఐపీఎల్ 2025 సీజన్ మధ్యలో బ్రెవిస్ ను చెన్నై తీసుకొని పెద్ద జాక్పాట్ కొట్టేసింది. ఆ సీఎస్కే జట్టులో చేరినప్పటి నుంచి ఈ దక్షిణ ఆఫ్రికా యువ క్రికెటర్ చెలరేగి ఆడడం మొదలెట్టాడు. అదే ఫామ్ను ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్ లోనూ కొనసాగిస్తున్నాడు బ్రెవిస్.



# వన్డేలకు రోహిత్ శర్మ రిటైర్మెంట్ పలకనున్నాడా?


ఇదివరకే టెస్టులు, టీ20ల నుంచి రిటైరైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా వన్డేల నుండి రిటైర్మెంట్ తీసుకోబోతున్నారా? తాజా నివేదికలో విషయాలు అభిమానుల్లో ప్రశ్నల్ని రేకెత్తించాయి. ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు మూడు ఫార్మాట్లలో భారత జట్టుకు కెప్టెన్లుగా వ్యవహరించారు, ఇప్పుడు వారు కేవలం వన్డే ఫార్మాట్లో మాత్రమే కొనసాగుతున్నారు. టీ20, టెస్టుల తర్వాత ఇక వన్డే జట్టు పగ్గాలు కూడా యువ ఆటగాళ్ల చేతుల్లోకి వెళ్తాయని రిపోర్ట్ చెబుతోంది. రోహిత్- కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్ తరువాత రిటైర్మెంట్ ప్రకటిస్తారని ఇప్పటివరకూ అంతా భావించారు. టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ ఫార్మాట్కు వీడ్కోలు పలికారు. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు, రోహిత్- విరాట్ కోహ్లీ ఒక వారం వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ టెస్టులకు వీడ్కోలు పలికారు. దాంతో యువ జట్టు శుభ్మాన్ గిల్ సారథ్యంలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లి సత్తా చాటింది. అంతగా అనుభవం లేని ఆటగాళ్లు జట్టులో ఉన్నా సిరీస్ ను 2-2తో డ్రా చేసుకుంది. భారత తదుపరి టోర్నమెంట్ ఆసియా కప్, కాగా సెప్టెంబర్లో టీ20 ఫార్మాట్లో ఇది నిర్వహిసస్తారు. టీమిండియా తదుపరి వన్డేలు ఆస్ట్రేలియాతో ఉన్నాయి. ఇది అక్టోబర్లో షెడ్యూల్ చేశారు. తాజా ఓ మీడియా నివేదిక ప్రకారం, ఈ సిరీస్ వీరిద్దరికీ చివరి వన్డే సిరీస్ అవుతుంది. .మీడియా నివేదికలో, %దీజజ×% వర్గాల సమాచారం ప్రకారం, ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటన తర్వాత కూడా జట్టులో కొనసాగాలనుకుంటే, వీరిద్దరూ విజయ్ హజారే ట్రోఫీలో ఆడాల్సి ఉంటుంది. డిసెంబర్ చివరిలో ఈ ట్రోఫీ ప్రారంభమవుతుంది. ఇద్దరూ ఈ సంవత్సరం ప్రారంభంలో రంజీ ట్రోఫీ మిగిలిన మ్యాచ్లలో ఆడారు. టెస్ట్లో ఇందులో కూడా రోహిత్ శర్మ, కోహ్లీలు అంతగా రాణించలేదు. ఈ క్రమంలో ఇద్దరూ కీలకమైన ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్కు కొన్ని రోజుల ముందు వారం రోజుల వ్యవధిలో రిటైర్మెంట్ తీసుకున్నారు.ఆ నివేదికలో పేర్కొన్న సమాచారం ప్రకారం, ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు భారత క్రికెట్కు రెండు దశాబ్దాలుగా ఎంతో చేశారు. కానీ ఇప్పుడు యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించడం, అదే సమయంలో వయసు మీద పడిన.. ప్రదర్శన బాగోలేని వారిని జట్టు నుంచి తప్పించడమై సరైన నిర్ణయమని సెలెక్టర్లు భావిస్తున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్ను దృష్టిలో ఉంచుకుని జట్టును సిద్ధం చేయాలంటే ఇలాంటి నిర్ణయాలు తప్పవని సన్నాహాలు చేస్తున్నారు. ఈ నివేదిక ప్రకారం, రోహిత్ శర్మ, కోహ్లీ రెండేళ్ల తరువాత జరగనున్న వన్డే ప్రపంచ కప్ జట్టు కూర్పులో సెట్ అవ్వరు. అంటే వారు ఆస్ట్రేలియాతో సిరీస్ తో పాటు దేశవాలీలో ఆడి రాణిస్తేనే వన్డే వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కించుకుంటారు. లేనిపక్షంలో రిటైర్మెంట్ ప్రకటించాలని మేనేజ్ మెంట్ నుంచి వారికి సంకేతాలు వెళ్లినట్లు సమాచారం. నివేదికలో, వర్గాల సమాచారం ప్రకారం, రోహిత్ శర్మ కోరుకుంటే, అతను కెప్టెన్గా ఆస్ట్రేలియాలో తన వన్డే కెరీర్ను ముగించవచ్చు. ఇద్దరూ టెస్ట్, టీ20లలో కూడా తమ చివరి మ్యాచ్ను కలిసి ఆడారు. ఇద్దరూ చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఆడారు, ఇందులో భారత్ విజయం సాధించింది.వన్డే క్రికెట్ ప్రపంచ కప్ 2027 అక్టోబర్ నుండి నవంబర్ మధ్య దక్షిణాఫ్రికా, నమీబియా మరియు జింబాబ్వేలలో నిర్వహించబడుతుంది. విరాట్ నవంబర్ 5న 37 సంవత్సరాలు పూర్తి చేసుకుంటాడు. 2027 ప్రపంచ కప్ నాటికి అతనికి 39 ఏళ్లు వస్తాయి. రోహిత్ శర్మ గత ఏప్రిల్ 30న తన 38వ పుట్టినరోజు జరుపుకున్నాడు, అతను 2027 నాటికి 40 సంవత్సరాలు పైబడతాడు.



పేలవమైన ప్రదర్శన తర్వాత, BCCI అంతర్జాతీయ మ్యాచ్లు ఆడని సమయంలో ఆటగాళ్లు దేశవాళీ టోర్నమెంట్లను మిస్ చేయకూడదని నిర్ణయించడంమే అందుకు కారణం.

## మా టీం స్వార్థంతోనే ఆడుతుంది

### పాకిస్తాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్



వెస్టిండీస్తో జరిగిన కీలకమైన మూడో వన్డేలో పాకిస్తాన్ జట్టు ఘోర పరాజయం పాలైంది. 200 పరుగులకు పైగా భారీ తేడాతో ఓటమిని చవిచూడటంతో, మాజీ క్రికెటర్ల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాకిస్తాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ ఈ ఓటమిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా జట్టులో ఆటగాళ్ల వ్యక్తిగత ప్రయోజనాల గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. వెస్టిండీస్తో పేలవమైన ప్రదర్శన కనబరిచిన పాకిస్తాన్ జట్టుపై అక్తర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "మా కాలంలో మేమంతా ఒక జట్టుగా ఆడేవాళ్లం. దేశం కోసం గెలవడానికి ప్రయత్నించేవాళ్లం. ఒకరిపై ఆధారపడకుండా అందరూ తమ వంతు కృషి చేసేవాళ్లు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గత 10-15 ఏళ్లుగా ఆటగాళ్లు కేవలం తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఆడుతున్నారు. వారి సగటును పెంచుకోవడానికి మాత్రమే చూస్తున్నారు" అని అక్తర్ ఘాటుగా విమర్శించారు. "మీరు దేశం కోసం మ్యాచ్లు గెలవాలనే తపన చూపించాలి. ఇప్పటికైనా మీరు మారాలి. పరిస్థితులకు అనుగుణంగా ఆడడం నేర్చుకోవాలి. బంతి బాగా కదులుతున్నప్పుడు జాగ్రత్తగా ఆడాలి. మీరు వచ్చి ఆడే పిచ్ అది కాదు. ఆ పిచ్ను మీరు ఎక్కడికీ తీసుకెళ్లలేరు" అంటూ పాక్ బ్యాట్స్మెన్ల ఆటతీరును ఎత్తిచూపారు. ఈ మ్యాచ్లో పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ డకౌట్ కాగా, బాబర్ అజామ్ కేవలం 9 పరుగులకే అవుట్ అయ్యారు. దీంతో పాకిస్తాన్ జట్టు కేవలం 92 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఈ ఓటమితో వన్డే సిరీస్ను 2-1 తేడాతో కోల్పోయింది. అయితే, అంతకుముందు జరిగిన టీ20 సిరీస్ను పాకిస్తాన్ గెలుచుకోవడం గమనార్హం.

## ఆసియా కప్ 2025కు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్!



ఆసియా కప్ 2025 ప్రారంభం కావడానికి ఒక నెల కంటే తక్కువ సమయం ఉంది. సెప్టెంబర్ 9 నుండి 28 వరకు యూఏఈలో జరగనున్న ఈ టోర్నమెంట్ కోసం బీసీసీఐ ఇంకా భారత జట్టును ప్రకటించలేదు. దీనికి ప్రధాన కారణం.. టీమ్ కెప్టెన్సీపై ఇంకా స్పష్టత లేకపోవడం. సూర్యకుమార్ యాదవ్ ఫిట్నెస్ సరిగ్గా లేకపోవడంతో, కెప్టెన్ ఎవరు అవుతారనే దానిపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ సస్పెన్స్కు ఇప్పుడు తెర పడింది. ఆసియా కప్ కోసం టీమ్ ఇండియా కెప్టెన్గా సూర్యకుమార్ యాదవ్ ఉండనున్నారని, శుభ్మన్ గిల్కు ఈ టోర్నమెంట్లో చోటు దక్కడం కష్టమేనని నివేదికలు చెబుతున్నాయి. భవిష్యత్తులో శుభ్మన్ గిల్ భారత జట్టుకు కెప్టెన్గా ఉంటాడనడంలో సందేహం లేదు, కానీ టీ20 కెప్టెన్సీ మాత్రం 2026 టీ20 ప్రపంచ కప్ తర్వాతే అతనికి దక్కే అవకాశం ఉంది. ప్రస్తుతం అందిన నివేదికల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్ తన గాయం నుంచి పూర్తిగా కోలుకున్నారు. ఇప్పటికే అతను నేషనల్ క్రికెట్ అకాడమీలో బ్యాటింగ్ ప్రాక్టీస్ కూడా ప్రారంభించారు. త్వరలోనే అతని ఫిట్నెస్ గురించి అధికారిక ప్రకటన రానుంది. ఈ నేపథ్యంలో ఆసియా కప్లో టీమ్ ఇండియాకు కెప్టెన్గా సూర్యకుమార్ యాదవ్ ఉండనున్నారని దాదాపుగా ఖరారైంది. మీడియా నివేదికల ప్రకారం, ఆగస్టు 19 లేదా 20న బీసీసీఐ ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించనుంది. టీ20 ఫార్మాట్లో భారత్ గత ఏడాది కాలంగా ఒక నిర్దిష్ట జట్టుతో ఆడుతోంది. ఆ జట్టులోని ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. కాబట్టి, ఆసియా కప్లో కూడా మేనేజ్మెంట్ అదే జట్టుపై నమ్మకం ఉంచే అవకాశం ఉంది. దీంతో శుభ్మన్ గిల్కు 15 మంది సభ్యుల జట్టులో చోటు దక్కడం కష్టమేనని తెలుస్తోంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి సీనియర్ ఆటగాళ్లను టీ20 ఫార్మాట్కు దూరంగా ఉంచే అవకాశం ఉంది.

# తనస్టైల్‌తో అదరగొట్టిన కూలీ...రజనీకాంత్

## విలనిజం పండించిన అక్కినేనినాగార్జున.. కథ కన్నా ..కథనంతో సాగించిన తీరు అద్భుతం




రజనీకాంత్ సినిమా అంటే హైప్ సర్వసాధారణం. దానికి తోడు 'కూలీ' సినిమాలో విలన్‌గా చేసింది నాగార్జున. వీరిద్దరితోపాటు అమిర్‌ఖాన్, ఉపేంద్ర స్పెషల్ ఎట్రాక్షన్. ఇక తలైవా సినిమా అంటే అనిరుథ్ మ్యూజిక్‌లో ఏ రేంజ్‌లో రెచ్చిపోతాడో తెలిసిందే. ముఖ్యంగా బ్లాక్‌బస్టర్స్ ఖైదీ, విక్రమ్, లియోల తర్వాత లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా. అన్నింటినీ మించి రజనీకాంత్‌ని లోకేష్ కనకరాజ్ డైరెక్ట్ చేసిన తొలి సినిమా. ఈ కారణాలు చాలు... 'కూలీ'పై అంచనాలు పెరగడానికి. ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'కూలీ' గురువారం థియేటర్లలోకి అడుగుపెట్టాడు. రజనీకనపిస్తే చాలు...కథ ఎలా ఉన్నా అభిమానులు సినిమా చూస్తారు. సైమన్(అక్కినేని నాగార్జు) పేరు మోసిన స్మగ్లర్. విశాఖ షిప్‌యార్డ్‌ని అడ్డాగా చేసుకొని తన కార్యకలాపాలు కొనసాగిస్తుంటాడు. స్మగ్లగూడ్స్, బంగారం ఇల్లీగల్‌గా ఎగుమతీ, దిగుమతులు అతని వృత్తి. అతని అనుంగు అనుచరుడు దయాళ్(సౌబిన్ షాహిర్). సైమన్ ఇల్లీగల్ యాక్టివిటీస్ అన్నీ ఇతని కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. మహాక్రూరుడు. ఇదిలావుంటే.. మరణించిన జంతువుల క్రిమేషన్ కోసం రాజశేఖర్(సత్యరాజ్) ఓ ఎలక్ట్రిక్ ఛైర్‌ని తయారు చేస్తాడు. ఇలాంటి ఛైర్ కారణంగా మంచితోపాటు- చెడు కూడా జరిగే అవకాశం ఉందంటూ ప్రభుత్వ ప్రతినిధులు అభిప్రాయపడతారు. దాంతో ఆ ఛైర్‌ని మార్కెట్‌లోకి తెచ్చేందుకు గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వదు. తన శ్రమంతా వృధా అయిపోతుందనుకొని రాజశేఖర్ బాధపడుతున్న సమయంలో అతనికి సైమన్ నుంచి కబురు వస్తుంది. తాను చంపిన శవాలను బూడిద చేసేందుకు ఆ ఛైర్ కావాలంటాడు సైమన్. సహకరించపోతే కూతుళ్లను చంపుతానని బెదిరిస్తాడు. దాంతో కుటుంబం కోసం తప్పక సైమన్‌తో చేయి కలుపుతాడు రాజశేఖర్. సైమన్ చంపిన శవాలను ఆ కుర్చీ సహాయంతో బూడిద చేస్తుంటాడు. తన కుమార్తె ప్రీతి(శ్రుతిహాసన్) రాజశేఖర్‌కు ఈ విషయంలో సహాయం చేస్తుంటుంది. ఇదిలావుంటే.. ఉన్నట్టుండి రాజశేఖర్ మరణిస్తాడు. ఆ మరణవార్త విన్న రాజశేఖర్ ప్రాణస్నేహితుడు దేవా(రజనీకాంత్) షాక్ అవుతాడు. రాజశేఖర్‌ది సహజ మరణం కాదని, అతన్ని కొట్టి చంపారని దేవాకు తెలుస్తుంది. అంతేకాక, రాజశేఖర్ కుమార్తెలు ముగ్గురూ కూడా ప్రమాదంలో ఉన్నారని దేవాకు తెలుస్తుంది. దాంతో తన స్నేహితుడి పిల్లలకు దేవా అండగా నిలుస్తాడు. అసలు రాజశేఖర్‌ని చంపిందెవరు? రాజశేఖర్ పిల్లల్ని దేవా ఎలా కాపాడాడు? అసలు ఈ దేవా ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. ఒక సాధారణ కథా వస్తువుకు, చక్కని కథనాన్ని జోడించి, జనరంజకంగా చెప్పడానికి ప్రయత్నించాడు దర్శకుడు లోకేష్ కనకరాజ్. ప్రథమార్ధం ఆడియన్స్ ముందు కొన్ని ప్రశ్నలుంచి, ద్వితీయార్ధంలో ఆ చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుకుంటూ సినిమాను ముగించాడు. రజనీకాంత్ క్యారెక్టరైజేషన్ నెక్స్టలెవల్లో డిజైన్ చేశారు లోకేష్. తనది కాని సమస్యలోకి ఎంటరై, ప్రమాదాలతో ఆడుకుంటూ.. రాజశేఖర్(సత్యరాజ్) కుమార్తెలను కాపాడుకుంటూ వెళ్తున్న దేవాను మనం ఫస్టాఫ్‌లో చూస్తాం. సెంకాడాఫ్‌కు వచ్చే సరికి అసలది తన సమస్యే అని తెలుస్తుంది. అదేంటనేది ఈ కథలో కీ పాయింట్. అయితే.. సినిమాలోని కొన్ని సన్నివేశాలు కృతకంగా అనిపించినా...మొత్తం సినిమా అయితే ఆకట్టుకునేలాగే ఉంది. దేవాగా రజనీకాంత్

నటనకు అభిమానులు ఉర్రూతలూగిపోవడం ఖాయం. పవర్‌ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో మరోవైపు ఎమోషన్స్‌తో అదరగొట్టేశారు సూపర్‌స్టార్. ముఖ్యంగా ఫ్లాష్‌బ్యాక్ యాక్షన్ సీక్వెన్స్‌లో వింటేజ్ తలైవాను చూసి తమిళ జనం ఊగిపోవడం ఖాయం. ఇక విలన్ సైమన్‌గా నాగార్జున ఆకట్టుకున్నారు. అందరికీ తెలిసిన ఈ పాయింట్‌కు బలమైన పాత్రలను జోడించి.. కథను మలుపులు తిప్పి.. సాంకేతిక హంగులు జోడించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన దేవా ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ను సింపుల్‌గా మాటలతో సరిపెట్టేయడం నిరుత్సాహపరుస్తుంది. ఇక సైమన్ (కశగశసిషశ) పాత్రను ముగించిన తీరు.. చాలా సింపుల్‌గా తేల్చిపారేశారు. పతాక ఘట్టాల్లో దాహాగా ఆమిర్ పాత్రను పరిచయం చేసిన తీరు ఆకట్టుకున్నా.. 'విక్రమ్'లో రోలెక్స్ పాత్రతో పోల్చి చూసినప్పుడు ఆ స్థాయి ఎలివేషన్‌ను తాకలేకపోయింది.టైటిల్ పాత్రలో రజనీకాంత్ ఆద్యంతం అలరిస్తారు. తన వయసుకు తగ్గ పాత్రలోనే కనిపిస్తూ.. ఎక్కడా తనలోని స్టైల్‌ను, గ్రేస్‌ను మిస్ చేయకుండా ప్రేక్షకుల్ని మెప్పించే ప్రయత్నం చేశారు. ఆయన్ని ఢీ కొట్టే ప్రతినాయకుడిగా, విలన్ సైమన్ పాత్రలో నాగార్జున జీవించేశారు.

# ఇద్దరు హీరోల చిత్రం వార్-2

## హృత్రిక్‌తో పోటీపడి నటించిన ఎన్టీఆర్



ఈ ఏడాది ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారతీయ సినిమాల్లో 'వార్ 2' ఒకటి. హృత్రిక్ రోషన్ సినిమా అయినా, ఎన్టీఆర్ ఉండడంతో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్; స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిన ఈ ఫ్రాంఛైజీలోకి ఎన్టీఆర్; రావడంతో తెలుగు వారికి మరింత ప్రత్యేకంగా మారింది. అత్యంత భారీ చిత్రం 'బ్రహ్మాస్త్ర తర్వాత అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ అద్భుతమనే చెప్పాలి. మాజీ ఏజెంట్ కబీర్ (హృతిక్ రోషన్) దేశం దృష్టిలో ఓ ద్రోహి. రా విభాగానికి చీఫ్ అయిన కల్నల్ సునీల్ లూథ్రా (అశుతోష్ రాణా)కి ఒకప్పుడు నమ్మిన బంటు-. అలాంటి కబీర్ రా కళ్లుగప్పి అజ్ఞాతంలో గడుపుతుంటాడు. ఓ కాంట్రాక్ట్‌లో భాగంగా జపాన్‌లో అత్యంత శక్తిమంతమైన ఓ వ్యక్తిని అంతం చేస్తాడు. ఆ తర్వాత అతనిపై కలి కార్టెల్ అనే ఓ అజ్ఞాతమైన అసాంఘిక శక్తి కన్నేస్తుంది. కబీర్‌ని తన కార్టెల్‌లో భాగం చేసుకుని భారతదేశాన్ని గుప్పెట్లోకి తీసుకోవాలనేది కలి పన్నాగం. ఆ కార్టెల్ మొదట కబీర్‌కి ఓ టాస్క్ అప్పజెబుతుంది. తనకి గాడ్ ఫాదర్ లాంటి సునీల్ లూథ్రాని అంతం చేయాలనేదే ఆ టాస్క్. చెప్పినట్టే ఆ పనిని పూర్తి చేస్తాడు కబీర్. దాంతో కబీర్‌ని ఎలాగైనా పట్టుకోవాలని రా కొత్త చీఫ్ విక్రాంత్ కౌల్ (అనిల్ కపూర్), భారత ప్రభుత్వం సోల్జర్ విక్రమ్ చలపతి (ఎన్టీఆర్) నేతృత్వంలో ఓ బృందాన్ని రంగంలోకి దింపుతుంది. ఆ బృందంలో లూథ్రా కూతురు వింగ్ కమాండర్ కావ్య లూథ్రా (కియారా అద్వాణీ) కూడా ఒకరు. మరి కబీర్ కోసం విక్రమ్ బృందం మొదలుపెట్టిన వేట ఎలా సాగింది? కబీర్ దేశద్రోహిగా ఎందుకు మారాడు? అతనికీ, కావ్యకీ ఉన్న సంబంధం ఏమిటి? కబీర్... లూథ్రాని చంపడం వెనక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? కబీర్‌కి విక్రమ్ ఎవరో తెలిశాక ఏం చేశాడు? కలి కార్టెల్ వెనకున్న అజ్ఞాత శక్తులు ఎవరు? తదితర విషయాలు ఆసక్తికరంగా మలిచారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచీ ఈ కథలో హీరో ఎవరు? విలన్ ఎవరనే ప్రశ్నే ఎక్కువగా అభిమానుల నుంచి వ్యక్తమైంది. అయితే ఇది హీరో విలన్ల కథ కాదు, ఇద్దరు హీరోల కథ అని ఆరంభ సన్నివేశాలతోనే చెబుతూ సినిమాని మొదలుపెట్టాడు దర్శకుడు. ఇద్దరు హీరోల పరిచయ సన్నివేశాలు విజిల్స్ కొట్టిస్తాయి. జపాన్‌లో హృతిక్ ఫైట్, నౌకలో ఎన్టీఆర్ యాక్షన్ ప్రథమార్ధంలో కీలకం. కబీర్ కోసం సోల్జర్ విక్రమ్ వేట మొదలు పెట్టినప్పటి నుంచి అసలు సిసలు వార్ మొదలవుతుంది. వారిద్దరూ ఒకరికొకరు ఎదురుపడటం, ఆ నేపథ్యంలో యాక్షన్ సన్నివేశాలు థ్రిల్‌ని పంచుతాయి. ముఖ్యంగా స్పెయిన్‌లో సాగే ఛేజింగ్, విరామానికి ముందు ఆకాశంలో విన్యాసాలు కట్టిపడేస్తాయి. విరామానికి ముందు సన్నివేశాల్లో మలుపు ద్వితీయార్ధంపై ఆసక్తిని రేకెత్తిస్తాయి. ప్రథమార్ధంలో యాక్షన్ హంగామానే ఎక్కువగా అనిపించినా, ద్వితీయార్ధంలో కథలో భావోద్వేగ కోణాన్నీ ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. విక్రమ్‌కీ, కార్టెల్‌కీ మధ్య సన్నివేశాలు ద్వితీయార్ధానికి హైలైట్. ఇవన్నీ ఒకెత్తయితే, పతాక సన్నివేశాలు మరో ఎత్తు. రా విభాగం దావోస్‌లో ఒక పక్క ప్రధానిని రక్షించడం, మరోవైపు విక్రమ్, కబీర్ కలిసి చేసే అంతిమ పోరాటం ప్రేక్షకుడిని లీనం చేస్తాయి. పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలూ ఆకట్టుకుంటాయి. కథని ముగించిన తీరు కూడా మెప్పిస్తుంది. కబీర్ పాత్రలో హృతిక్ కనిపించడం కొత్త కాదు. 'వార్'కి కొనసాగింపుగా, ఆ పాత్రని అంతే సమర్థంగా ఇందులో పోషించాడు. యాక్షన్ హీరోగా ఆయన ÷-టసైల్, ఎన్టీఆర్‌తో కలిసి చేసిన పోరాటాలు, సలామ్ అనాలి పాటలో డ్యాన్స్‌లు ఆకట్టుకుంటాయి. ఎన్టీఆర్ యాక్షన్ అవతారం ఈ సినిమాకి మరొక ప్రధాన ఆకర్షణ. ఇందులోని విక్రమ్ పాత్రలో ఒదిగిపోయారు. కియారా అద్వాణీ ఊపిరి ఊయలగా పాటలో తన అందంతో కట్టిపడేస్తుంది. అశుతోష్ రాణా, అనిల్ కపూర్, వరుణ్ బదోలా పాత్రలూ మెప్పిస్తాయి. సినిమా మొత్తం ప్రధానంగా హృతిక్, ఎన్టీఆర్ చుట్టూనే సాగుతుంది. దాంతో మిగిలిన పాత్రలకి పెద్దగా ప్రాధాన్యం దక్కలేదు.



# పరదా సినిమా అందరినీ అకట్టుకుంటుంది

## నటి అనుపమా పరమేశ్వరన్ విశ్వాసం

'పరదా' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి అనుపమ పరమేశ్వరన్. ఆమె ప్రధానపాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ అనుపమ తన కెరీర్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పుడు తాను ఎంతో మారినట్లు-చెప్పారు. ఇండస్ట్రీలో కొనసాగడం చాలా కష్టం. ఒక్కోసారి హీరోయిన్స్ అడిగే చిన్న చిన్న విషయాలను కూడా చిత్రబృందం సీరియస్‌గా తీసుకుంటుంది. గతంలో ఇలాంటి సంఘటనలు చాలా ఎదుర్కొన్నాను. వాళ్లకు నచ్చని విషయాలు చెబితే వెంటనే పొగరు అని అంటారు. చిత్రీకరణ అనుకున్న సమయానికి ఎందుకు ప్రారంభించలేదని అడిగితే యాటిట్యూడ్ ఉందని అంటారు. గతంలో ఇలాంటివి నేను ఎన్నో చూశాను. ఉదయం 7 గంటలకల్లా రెడీ అయితే.. 9.30 వరకు చిత్రీకరణ ప్రారంభించరు. కో స్టార్స్ ఆలస్యంగా వస్తారని తెలిసినా.. నేను మాత్రం ఏడు గంటలకల్లా సిద్ధంగా ఉండాలి. వాళ్ల కోసం గంటన్నర ఎదురుచూడాలి. ఇదే విషయాన్ని టీ-మ్‌ను అడిగితే పొగరు ఎక్కువైంది అని అంటారు. అలా ఎవరైనా అంటే ఒకప్పుడు బాధపడేదాన్ని.. ఇప్పుడు పట్టించుకోవడం మానేశాను అన్నారు. ఆ గంటన్నరలో సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించుకోవచ్చు. ఇదే విషయం దర్శకనిర్మాతలతో చెబితే 'నా డబ్బులు కదా నీకెందుకు' అంటారు. ఒకవేళ ఇదే విషయం హీరోలు చెబితే వాళ్లకు ఇలాంటి సమాధానం చెప్పరు. ఇండస్ట్రీలో మాత్రమే కాదు.. బయట కూడా ఇదే పరిస్థితి ఉంది. మహిళలను ఇలానే చూస్తారని అనుపమ పరమేశ్వరన్ తెలిపారు. 'పరదా' కచ్చితంగా హిట్ కావాలని తాను కోరుకుంటు-న్నట్లు- చెప్పారు. కమర్షియల్‌గా హిట్ అయితేనే భవిష్యత్తులో ఇలాంటి చిత్రాలు మరిన్ని వస్తాయని అన్నారు.



# మృణాల్ బ్యాడ్ టైం మరీ ఇంతలానా..?

బాలీవుడ్, టాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తున్న మృణాల్ ఠాకూర్ కి ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తుందని చెప్పొచ్చు. తెలుగులో సీతారామం హిట్ తో అదరగొట్టిన అమ్మడు హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ సినిమాల్లో నటించింది. ప్రస్తుతం డెకాయిట్ సినిమా చేస్తుంది మృణాల్. ఓ పక్క బాలీవుడ్ లో స్టార్ క్రేజ్ కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఈమధ్యనే సన్ ఆఫ్ సర్దార్ 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది మృణాల్ ఠాకూర్.

ఐతే ఈ సినిమా ఆశించిన రేంజ్ లో ఆడియన్స్ నుంచి రెస్పాన్స్ తెచ్చుకోలేదు. ఇది చాలదు అన్నట్టుగా మృణాల్ ఠాకూర్ ఓల్డ్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆమె కుంకుమ భాగ్య సీరియల్ టైం లో తన కో యాక్టర్ అర్జిత్ తనేజాతో మృణాల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి. అతను ఫిజల్లీ ఫిట్ కాబట్టి బిపాసా బసు అంటే ఇష్టమని అంటాడు. ఐతే వెళ్లి ఆమెనే పెళ్లి చేసుకో.. ఆమె కన్నా నేనే బాగుంటా అన్న విధంగా మృణాల్ ఠాకూర్ మాట్లాడింది. ఐతే అది ఆ సీరియల్ టైం లో ఏదో క్యాజువల్ గా ఆమె అన్నది. దానికి అప్పటి వీడియోని ఇప్పుడు ట్రెండ్ చేస్తూ మృణాల్ మీద ఎటాక్ చేస్తున్నారు నెటిజెన్లు. సౌత్ లో కాస్త క్రేజ్ రాగానే ఆమె సీనియర్స్ కి రెస్పెక్ట్ ఇవ్వట్లేదని అంటున్నారు. ఐతే ఈ విషయంలో మృణాల్ ఠాకూర్ ఎలా స్పందించినా కూడా విషయం పెద్దదిగా మారే ఛాన్స్ ఉంటుంది. మృణాల్ టాలీవుడ్ ఆఫర్లు.. అసలే కెరీర్ లో ఫ్లాపులతో కన్ ఫ్యూజన్ లో ఉన్న మృణాల్ కి మళ్లీ ఈ కొత్త హెడేక్ వచ్చి పడింది. మృణాల్ ఎప్పుడో కెరీర్ స్టార్టింగ్ లో చేసిన కామెంట్స్ ని ఇప్పుడు వైరల్ చేస్తూ ఆమెను టార్గెట్ చేస్తున్నారు బిపాసా ఫ్యాన్స్. ఐతే ఈ మొత్తం విషయం చూస్తుంటే మృణాల్ బ్యాడ్ టైం నడుస్తుందని చెప్పడంలో సందేహం లేదు. తెలుగులో డెకాయిట్ తప్ప మరో సినిమా లేదు. కాస్త కూస్తో క్రేజ్ ఉన్న టాలీవుడ్ లోనే అమ్మడికి పెద్దగా ఆఫర్లు రావట్లేదు. బాలీవుడ్ లో అమ్మడు చేస్తున్న సినిమాలేవి ఆకట్టుకోవట్లేదు. అందుకే తనకు పాపులారిటీ ఉన్న తెలుగులోనే ప్రయత్నాలు చేయాలని చూస్తుంది అమ్మడు. తెలుగులో మరో హిట్ పడితే మాత్రం మృణాల్ ఠాకూర్ మళ్లీ ఇక్కడ హడావిడి చేసే ఛాన్స్ ఉంటుంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**